
ప్రతి అక్షరం - ప్రజల కోసం
# రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
పేజీలు : 8
సంపుటి : 3
సంచిక : 195
ఆదివారం 19 జనవరి 2025 | చీఫ్ ఎడిటర్ : గొట్టిపర్తి భాస్కర్ | HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA, NIZAMABAD, WARANGAL, MAHABUBNAGAR.RANGAREDDY, MEDAK, ADILABAD

## ఛాంపియన్స్ ట్రోఫీకి భారత జట్టు
వైస్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్



## 65 లక్షల మందికి ఆస్తిహక్కు కార్డులు



- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంపిణీ
- ఆస్తి హక్కులతో భరోసా వస్తుందన్న ప్రధాని మోడీ

02

## కుంభమేళాలో జనసందోహం



ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న కుంభమేళాలో ఏర్పాటుచేసిన తిరుమల నమూనా ఆలయంలో శ్రీవారి కల్యాణ ఉత్సవం వైభవంగా జరిగింది. తిరుమల శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు ఆధ్వర్యంలో అర్చక బృందం శ్రీదేవి, భూదేవి సమేత స్వామి వారి ఉత్సవర్లను కల్యాణ వేదిక వద్దకు తీసుకొచ్చారు. వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, కంకణ ధారణ, మాంగళ్య పూజ, మంగళ సూత్రధారణ ఘట్టాలతో స్వామి అమ్మవార్ల కల్యాణాన్ని నిర్వహించారు. చివరిగా స్వామి అమ్మవార్లకు నక్షత్ర హారతి, మంగళహారతి సమర్పించారు.

02





## నీకు శిక్ష పడాలి

- సోమవారం శిక్ష ఖరారు చేస్తాం
- కోల్‌కత్తా ట్రైనీ డాక్టర్ కేసులో సంజయ్ రాజ్‌ను దోషిగా తేల్చిన సీబీఐ కోర్టు

.. 4లో



# తెలంగాణలో పెట్టుబడులకు సింగపూర్ సుముఖం

### తెలంగాణ సుస్థిర ప్రణాళికపై ఆసక్తి

- సింగపూర్ మంత్రి గ్రేస్ ఫు హైయిన్‌తో సీఎం రేవంత్‌భేటీ
- ఉమ్మడి ప్రాజెక్టుల అధ్యయన బృందాలు గుర్తించాలని నిర్ణయం
- రైజింగ్ తెలంగాణలో భాగస్వామ్యానికి ఆహ్వానం



**హైదరాబాద్, రోమింగ్‌న్యూస్:** సింగపూర్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సింగపూర్ వాణిజ్య, పర్యావరణ మంత్రి గ్రేస్ ఫు హైయిన్‌తో భేటీ అయింది. తెలంగాణతో వివిధ రంగాలలో సింగపూర్ ప్రభుత్వ భాగస్వామ్యంపై ఈ సందర్భంగా చర్చలు జరిపారు. ముఖ్యమంత్రితో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు ఈ చర్చల్లో పాల్గొన్నారు. తెలంగాణకు పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను వివరించారు. ప్రధానంగా నగరాలు, పట్టణాల అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, నీటి వనరుల నిర్వహణ, నైపుణ్యాల అభివృద్ధి, స్పోర్ట్స్, సెమీ కండక్టర్ల తయారీ, పర్యావరణం, శాస్త్ర సాంకేతిక రంగాలకు ఉన్న అనుకూలతలను వివరించారు. తెలంగాణ ప్రభుత్వానికి సహకారం అందించేందుకు సింగపూర్ మంత్రి గ్రేస్ ఫు హైయిన్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణ రైజింగ్

మిగతా 2 లో

### సెమీకండక్టర్ పరిశ్రమలో కీలక అడుగు

- సింగపూర్ పర్యటనలో పారిశ్రామికవేత్తలతో చర్చలు



## ఇస్రో మరో ఘనత

### వికాస్ ఇంజిన్ రీస్టార్ట్ పరీక్ష విజయవంతం

ఇస్రో మరో మైలురాయిని సాధించింది. మహేంద్రగిరిలోని ప్రొపల్షన్ కాంప్లెక్స్‌లోని పరీక్షా కేంద్రంలో వికాస్ లిక్విడ్ ఇంజిన్‌ను విజయవంతంగా పునఃప్రారంభించినట్లు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శనివారం తెలిపింది. ఇస్రో ప్రయోగ వాహకనౌకలకు లిక్విడ్ స్టేజ్‌లకు శక్తినిచ్చేదే ఈ వికాస్ ఇంజిన్ అని చెప్పింది. ఈ నెల 17న వికాస్ లిక్విడ్ ఇంజిన్‌ను మళ్లీ మండించినట్లు పేర్కొంది.



### తెలంగాణలో టీడీపీని బలోపేతం చేస్తాం

ఏపీ విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్

ఎన్టీఆర్ ఘాట్‌లో నివాళి

03



## స్థానిక సంస్థ ఎన్నికల్లో ఒంటరిగానే..

- రేవంత్ రెడ్డి చెబితే ఢిల్లీలో ఓట్లు వేస్తారా?
- బీఆర్ఎస్‌తో డైనింగ్ టేబుల్‌పై నిర్ణయాలు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

03

## పాతకార్డులపై భయమెందుకు?

- అనర్హులను తొలగించడంలో మీనమేషా లెందుకు
- అర్హులకే కార్డులు అందాలి.. బియ్యం ధరలు పెంచాలి
- అప్పుడే దుబారాకు కళ్లెం వేయగలం





## ఉగాది నుంచి గద్దర్ అవార్డుల పంపిణీ

సినిమా నిర్మాణంలో ప్రపంచ గమ్యస్థానంగాహైదరాబాద్

అవార్డుల కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

04



## అమలు కానీ హామీలపై ఢిల్లీలో పచ్చి అబద్ధాలు

- తెలంగాణలా ఢిల్లీ ప్రజలను మోసం చేయాలని కుట్ర
- మాజీ మంత్రి హరీశ్‌రావు

03

## అరవింద్ కేజ్రీవాల్ కారుపై దాడి

- బీజేపీ గూండాల పనిగా ఆప్ ఆరోపణ



.. వివరాలు 3లో

### హౌసింగ్ బోర్డు భూములు అమ్మేందుకు రంగం సిద్ధం

స్థలాలు అమ్మితే ఊరుకునేది లేదు

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం
19 జనవరి
2025



# పెట్టుబడులకు సింగపూర్ సుముఖం

మొదటి పేజీ తరువాయి

లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకోవాలనే రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ప్రధానంగా ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్, నీటి వనరుల నిర్వహణ, తెలంగాణ ఎంచుకున్న సుస్థిర వృద్ధి ప్రణాళికలపై ఎక్కువ ఆసక్తి ప్రదర్శించారు. పలు ప్రాజెక్టుల్లో పరస్పరం కలిసి పని చేసేందుకు అంగీకరించారు. ఉమ్మడిగా చేపట్టాల్సిన ప్రాజెక్టులు, వాటిపై అధ్యయనం చేసేందుకు ప్రత్యేక బృందాలను గుర్తించాలని నిర్ణయించారు. వివిధ రంగాల్లో సింగపూర్ అనుభవాలను పంచుకోవాలని, దేశంలోనే వేగంగా వృద్ధి చెందుతున్న తెలంగాణలో సంయుక్తంగా చేపట్టే ప్రాజెక్టుల కార్యాచరణ వేగవంతం చేయాలని నిర్ణయించారు.




# సెమీకండక్టర్ పరిశ్రమలో కీలక అడుగు

**హైదరాబాద్,జనవరి18:** సెమీకండక్టర్ పరిశ్రమలో కీలక పెట్టుబడులను ఆకర్షించడంలో తెలంగాణ మరో ముందడుగు వేసింది. తెలంగాణలో ఉన్న అవకాశాలు, ఆధునిక మౌలిక సదుపాయాలు, అనుకూల మైన విధానాలు సింగపూర్ పారిశ్రామికవేత్తలను ఆకర్షించా యి.ఈ భాగస్వామ్యం తెలుగు రాష్ట్రానికి కొత్త ఉద్యోగాల కల్పనతో పాటు, ఆర్థికాభివృద్ధికి సహాయపడే అవకాశం ఉంది. సెమికండక్టర్ పరిశ్రమను రాష్ట్రానికి తీసుకురావడానికి తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నాలు భవిష్యత్తులో మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేందుకు దోహదపడనున్నాయి. హైదరాబాద్ ను గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్‌గా మార్చడంలో ఈ భాగస్వామ్యం కీలక పాత్ర పోషించనుంది. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు సింగపూర్‌లో సెమికండక్టర్ పరిశ్రమ అసోసియేషన్ (ఎస్ఎస్ఐఏ)తో ప్రత్యేక రౌండ్ టేబుల్ చర్చ నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ సంస్థలు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణలో పెట్టుబడి అవకాశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఎస్ఎస్ఐఏ ఛైర్మన్ బ్రియాన్ టాన్, వైస్ ఛైర్మన్ టాన్ యూ కాంగ్, సెక్రటరీ సి.ఎస్.చువా తదితర ప్రతినిధులు పాల్గొన్నారు. చర్చల్లో రాష్ట్రంలో సెమికండక్టర్ పరిశ్రమ స్థాపనకు అందుబాటులో ఉన్న అనుకూలమైన పరిస్థితులను మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. రాష్ట్రంలో ఉన్న పారిశ్రామిక వాతావరణం, ప్రపంచ పెట్టుబడిదారులకు ప్రభుత్వం అందించే సహకారం ప్రోత్సాహకాలను వివరించారు. సెమికండక్టర్ పరిశ్రమ వేగంగా విస్తరిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో, తెలంగాణ కీలకమైన కేంద్రంగా నిలుస్తుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ ఆహ్వానానికి ఎస్ఐఏ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. ÷మికండక్టర్ల పరిశ్రమల పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శించారు. ఈ ఏడాది చివర్లో సింగపూర్ నుంచి తమ ప్రతినిధుల బృందం హైదరాబాద్‌ను సందర్శించి, పరిశీలన జరుపుతారని తెలిపారు.



# 65 లక్షల మందికి ఆస్తిహక్కు కార్డులు



## వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంపిణీ

## ఆస్తి హక్కులతో భరోసా వస్తుందన్న ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జనవరి 18 :** ప్రధాని నరేంద్ర మోడీ శనివారం సుమారు 65 లక్షల ఆస్తి హక్కు కార్డులు పంపిణీ చేశారు. అవి ఆర్థిక కార్యకలాపాలను పెంపొందిస్తాయని, దారిద్య నిర్మూలనకు దోహదం చేస్తాయని ప్రధాని మోడీ ప్రకటించారు. ప్రధాని మోడీ వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా లబ్దిదారులు కొంత మందితో మాట్లాడారు. ఈ పథకం రుణాలు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడానికి తోడ్పడుతుందని ఆయన చెప్పారు. పది రాష్ట్రాలు ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, మిజోరామ్, ఒడిశా, పంజాబ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు జమ్మూ కాశ్మీర్, లడఖ్‌లలోని 50 వేల పైచిలుకు గ్రామాల్లో లబ్దిదారులకు ఈ ఆస్తి కార్డులు పంపిణీ చేశారు.'శనివారం 65 లక్షల కార్డుల పంపిణీ దృష్టా గ్రామాల్లోని సుమారు 2.24 కోట్ల మంది లబ్దిదారుల వద్ద ఇప్పుడు స్వమిత్వ ఆస్తి కార్డులు ఉంటాయి' అని ప్రధాని తెలిపారు. 'ఆస్తి హక్కులు ప్రపంచ వ్యాప్తంగా పెద్ద సవాల్. కొన్ని ఏళ్ల క్రితం ఐక్యరాజ్య సమితి (యుఎన్) ఒక సర్వే నిర్వహించింది. పలు దేశాల్లో ఆస్తి హక్కులకు సంబంధించిన చట్టబద్ధ పత్రాలు జనం వద్ద లేవని ఆ సర్వే వెల్లడించింది. దారిద్య్ర నిర్మూలనకు ఆస్తి హక్కులు ముఖ్యం అని యుఎన్ స్పష్టం చేసింది' అని మోడీ తెలియజేశారు. గ్రామాల్లో ఆస్తి ఒక 'వ్యర్థ మూలధనం' అని, దానితో ప్రజలు ఏమీ చేయలేరని, వారి ఆదాయం పెంపునకు అది తోడ్పడదని ప్రముఖ ఆర్థికవేత్త ఒకరు అభిప్రాయం వ్యక్తం చేశారని ప్రధాని చెప్పారు. 'భారత్‌పై ఈ సవాల్ ప్రభావం పడింది. గ్రామాల్లో ప్రజల వద్ద లక్షలాది రూపాయలు విలువ చేసే ఆస్తి ఉంది, కానీ వారి వద్ద ఆ ఆస్తి పత్రాలు లేవు. వివాదాలు ఉన్నాయి, ఆస్తులు లాక్కున్నారు, తుదకు బ్యాంకులు సైతం దానిపై రుణాలు ఇవ్వడం లేదు' అని ఆయన వివరించారు. 'పూర్వపు ప్రభుత్వాలు దాని గురించి ఏదైనా చేయడానికి చర్యలు తీసుకున్నాయి. కానీ అంతగా ఏదీ జరగలేదు' అని ఆయన చెప్పారు. దళితులు, వెనుకబడిన తరగతులవారు, ఆదివాసీలు దీని వల్ల దారుణంగా నష్టపోయారని మోడీ తెలిపారు. 'చట్టబద్ధమైన ఆస్తి హక్కులు పొందిన తరువాత లక్షలాది మంది ప్రజలు రుణం తీసుకున్నారు. తమ వ్యాపారాలు ప్రారంభించేందుకు వారు ఈ డబ్బు ఉపయోగించు కున్నారు. వారిలో అనేక మంది రైతులు, వారికి ఈ ఆస్తి కార్డులు ఆర్థిక భద్రతకు గ్యారంటీ' అని మోడీ చెప్పారు. స్వమిత్వ, భూ ఆధార్ గ్రామాల అభివృద్ధికి పునాది అవుతాయని కూడా ప్రధాని మోడీ తెలిపారు. కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ 'లలన్', సహాయ మంత్రి ఎస్‌పి సింగ్ భాఘెల్, కార్యదర్శి వివేక్ భరద్వాజ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పలువురు సిఎంలు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు వర్చువల్‌గా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.


# ఇస్రో మరో ఘనత

## వికాస్ ఇంజిన్ రీస్టార్ట్ పరీక్ష విజయవంతం

## లిక్విడ్ ఇంజిన్‌ను విజయవంతంగా పునఃప్రారంభించినట్లు వెల్లడి

**న్యూఢిల్లీ, జనవరి 18:** ఇస్రో మరో మైలురాయిని సాధించింది. మహేంద్రగిరిలోని ప్రొపల్షన్ కాంప్లెక్స్‌లోని పరీక్షా కేంద్రంలో వికాస్ లిక్విడ్ ఇంజిన్‌ను విజయవంతంగా పునఃప్రారంభించినట్లు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శనివారం తెలిపింది. ఇస్రో ప్రయోగ వాహకనౌకలకు లిక్విడ్ స్టేజ్‌లకు శక్తినిచ్చేదే ఈ వికాస్ ఇంజిన్ అని చెప్పింది. ఈ నెల 17న వికాస్ లిక్విడ్ ఇంజిన్‌ను మళ్లీ మండించినట్లు పేర్కొంది. తొలుత ఇంజిన్‌ను 60 సెకన్ల పాటు.. ఆ తర్వాత 120 సెకన్ల పాటు ఆపివేసి.. మళ్లీ ఏడు సెకన్ల పాటు మండించారు. పరీక్ష సమక్షంలో అన్ని పారామితులు సాధారణంగా ఉన్నట్లు తెలిపింది. ఇంజిన్ పనితీరును మరింత మెరుగుపరిచేందుకు అదనపు పరీక్షలు నిర్వహించేందుకు ప్రణాళికలు జరుగుతున్నాయని తెలిపింది. ఇటీవల ఇస్రో నింగిలో రెండు ఉపగ్రహాలను విజయవంతంగా అనుసంధానించి.. అంతరిక్ష చరిత్రలో భారత్ పేరును లిఖించింది. ఇస్రో ప్రతిష్ఠాత్మకంగా స్పేస్ డాకింగ్ ఎక్స్‌పరిమెంట్ (స్పేడెక్స్) చేపట్టింది. స్పేడెక్స్ ప్రయోగం విజయవంతమవడం ద్వారా భారత్ చరిత్ర సృష్టించింది. ఉపగ్రహాల డాకింగ్ సామర్థ్యం కలిగిన నాలుగో దేశంగా మన దేశం అవతరించింది. నింగిలో రెండు ఉపగ్రహాలను అనుసంధానం చేసిన భారత్.. అమెరికా, రష్యా, చైనా దేశాల సరసన సగర్వంగా చేరింది.





# దుండగుడు దొంగతనం చేయలేదు

## సైఫ్‌పై పదేపదే దాడి చేశాడు కరీనాకపూర్

**ముంబై, జనవరి 18:** సైఫ్ అలీఖాన్‌పై దాడి జరిగిన ఘటన గురించి కరీనా కపూర్ పోలీసులకు వివరించింది. ఇంట్లోకి చొరబడిన వ్యక్తి.. దూకుడుగా దాడి చేసినట్లు ఆమె చెప్పింది. అయితే ఆ దుండగుడు ఇంట్లో ఉన్న ఆభరణాలను టచ్ చేయలేదని తెలిపింది. బాంద్రా అపార్ట్‌మెంట్‌లో జరిగిన అటాక్ గురించి పోలీసులకు ఆమె తెలియజేసింది. సైఫ్‌తో ఘర్షణ జరిగిన సమయంలో ఆ వ్యక్తి చాలా దూకుడుగా వ్యవహరించి నట్లు చెప్పింది. పదేపదే సైఫ్‌పై అటాక్ చేయడాన్ని చూశానని కరీనా తెలిపింది. సైఫ్‌ను ఆస్పత్రికి తీసుకెళ్లేందుకే ప్రియార్టీ ఇచ్చినట్లు పేర్కొన్నది. దాడి తర్వాత దుండగుడు పారిపోయాడని, విలువైన వస్తువుల్ని ఏమీ తీసుకెళ్లలేదని కరీనా తెలిపింది. పిల్లలు తైమూర్, జెహంగిర్‌ను రక్షించే ఉద్దేశంతో ఖాన్ ప్రతిదాడి చేసినట్లు ఆమె చెప్పింది. జెహంగిర్ వద్దకు దుండుగడు చేరుకోలేకపోయాడని, ఆ టైంలో ఖాన్‌పై పలుమార్లు అతను అటాక్ చేసినట్లు ఆమె తెలిపింది. దాడి తర్వాత చాలా ఆందోళనకు గురయ్యానని, అందుకే సోదరి కరిశ్మా తనను ఆమె ఇంటికి తీసుకెళ్లినట్లు తెలిపింది.

# ఎన్టీఆర్‌తో నా పెళ్లికి జనమే సాక్షి

## కొందరు దుర్మార్గులు 29 ఏళ్లుగా వేధిస్తున్నారు

## ఎన్టీఆర్ సతీమణి లక్ష్మీపార్వతి ఆవేదన




**హైదరాబాద్, జనవరి 18 :** లక్షలాది మంది ముందే దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ తనని పెళ్లి చేసుకొని భార్యగా ఇంటికి తీసుకొచ్చారని ఆయన సతీమణి లక్ష్మీ పార్వతి తెలిపారు. 29 ఏళ్లుగా దుర్మార్గులు తనని వేధిస్తున్నారని, ఇప్పటికీ తన జీవితాన్ని నాశనం చేయడానికి కొందరు దుర్మార్గులు ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఎన్టీఆర్ ఆనందం కోసం, ఆరోగ్యం కోసం సేవ చేశానని, చివరికి కొందరి కుతంత్రాల వల్ల ఆయన తనని వదిలేసి వెళ్ళిపోయారన్నారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ 29 వర్ధంతి సందర్భంగా ఎన్‌టిఆర్ ఘాట్ వద్ద లక్ష్మీ పార్వతి నివాళులర్పించారు. అనంతరం ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్‌టిఆర్ దూరం కావడంతో 29 ఏళ్లుగా మనోవేదనపడుతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి వారు సోషల్ మీడియాలో తన ఫోన్ నంబర్ పెట్టడంతో రోజుకు 1000 మంది ఫోన్ కాల్స్ చేసి బెదిరిస్తున్నారన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు అనుకున్నా అనుకోకున్న మీ అత్తాగారినేనని, ఇలాంటి అవమానం జరుగుతుంటే బాబు చూస్తూ ఉంటారా? అని ప్రశ్నించారు. తన దగ్గర డబ్బులు ఉన్నాలేకున్న ఎవరినీ చేయిచాచి అడగలేదని, ఎన్‌టిఆర్ గౌరవం కాపాడేలా బ్రతుకుతున్నానని, తన మీద కక్ష ఎందుకు అని అడిగారు.

# కుంభమేళాలలో జనసందోహం

## పుణ్యస్నానం ఆచరించిన రాజనాథ్ సింగ్



**ప్రయాగ్‌రాజ్,జనవరి18 :** ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక ఉత్సవంగా ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న 'మహాకుంభ్ మేళా'లో జనసందోహం పెరుగుతోంది. ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చి పుణ్యస్నానాలు చేస్తున్నారు. సాధులు, సంతులు, విదేశీ భక్తులు భారీగా తరలి వస్తున్నారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శనివారంనాడు కుంభమేళాలో పాల్గొన్నారు. గంగ, యుమున, సరస్వతీ నదుల సంగమమైన త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం ఆచరించారు. గంగా హారతిలో పాల్గొన్నారు. గత ఆరు రోజులుగా జరుగుతున్న ఈ మహోత్సవంలో ఇంతవరకూ దేశ, విదేశాలకు చెందిన 7.3 కోట్ల మందికి పైగా భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించారు.మహాకుంభోత్సవం పాల్గొనడం భగవంతుడు తనకు ఇచ్చిన అవకాశం భావిస్తున్నట్టు రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. 'భగవంతుడు నాకీ మహదవకాశం ఇచ్చారు. ఈరోజు సంగమంలో స్నానం చేశాను. జీవితం ధన్యమైందని అనిపించింది. సనానత ధర్మ ఆధ్యాత్మిక అనుభవానికి, భారతీయ సంస్కృతికి ప్రతీక ఈ ఉత్సవం. సామాజిక సామరస్యత, సనాతన ధర్మ ఆధ్యాత్మికత, శాస్త్రీయతలను గంగా, యమునా, సరస్వతి సంగమం చాటుచెబుతోంది. ప్రపంచవ్యాప్తంగా విశేషంగా పాల్గొంటున్న ఈ అతిపెద్ద ఉత్సవాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్న ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను అభినందించి తీరాలి. ఆయనకు నా హృదయపూర్వక అభినందనలు' అని ఆయన చెప్పారు. ÷ాజ్‌నాథ్ సింగ్ వెంట బీజేపీ ఎంపీ సుధాన్షు త్రివేది, పలువురుపార్టీ నేతలు మహాకుంభ్‌లో పాల్గొన్నారు. ఈ మహోత్సవాలకు 45 కోట్ల మంది వస్తారని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అంచనాగా ఉంది. తొల రెండు రోజుల్లో 5.20 కోట్ల మంది పవిత్ర స్నానాలు చేశారు.



ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం 19
జనవరి 2025





# బోధన... అభ్యసనల్లో సరికొత్త ఆవిష్కరణలు ఆవశ్యం

**భావితరాల బాగుకు విద్యా మూల్యాంకనం తప్పనిసరి**

**మాజీ ఐఏఎస్ అధికారి జయప్రకాష్ నారాయణతో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు సాధుల మధుసూధన్ బృందం చర్చలు**

**బడ్జెట్ ప్రైవేట్ స్కూల్స్ లో బోధన అభ్యసనా సామర్ధ్యాల పెంపుకు పలు సంస్థలతో ఒప్పందానికి చర్చలు**

**హైదరాబాద్, రోమింగ్ న్యూస్:** విద్యను ఆధునిక అవసరాలకు అనుగుణంగా మార్చాలి...బోధనా...అభ్యసనా పద్ధతులు సరికొత్త ఆవిష్కరణలు తీసుకురావాలని శనివారం మాజీ ఐఏఎస్ అధికారి జయప్రకాష్ నారాయణ ఆధ్వర్యంలో జరిగిన విద్యా గోష్టిలో నేతల నుంచి అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఫౌండేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్ సంస్థ అధినేత జయప్రకాశ్ నారాయణ, అమెరికాకు చెందిన నార్త్ సౌత్ ఫౌండేషన్ చలసాని రావు, క్రియేటివ్ లెర్నింగ్ అండ్ లీడర్ షిప్ ఇన్షియేటివ్ సంస్థ ట్రస్టీ ఏపీ మాజీ విద్యాసంచాలకులు సంధ్య లతో ట్రస్మా స్కూల్స్ లో బోధన అభ్యసన సామర్ధ్యాలను పెంచడానికి తీసుకోవలసిన చర్యలపై చర్చలు జరిగాయి. ఈ సంస్థలతో ఒప్పందం చేసుకోవడం ద్వారా ట్రస్మా బడ్జెట్ స్కూల్స్ లో బోధన అభ్యసన మెరుగు కోసం చర్యలు చేపడతారు. విద్యార్థుల భవిష్యత్‌కు ప్రతిభావంతమైన పునాదిని నిర్మించడం లక్ష్యమని వారు తమ పవర్ ప్రజెంటేషన్ లో పేర్కొన్నారు. తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలేన్స్ ఇన్ ద హ్యుమానిటీస్ సంస్థ అధ్యక్షులు, మాజీ ఐఏఎస్ అధికారి డాక్టర్ జయప్రకాశ్ నారాయణతో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు సాదుల మధుసూదన్, రాష్ట్ర సలహాదారు,పర్యావరణ సంరక్షణ మండలి సలహాదారు కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పల్లె వినయ్ కుమార్ గౌడ్, గుల్షన్ తదితరులు ఈ చర్చలో పాల్గొన్నారు. విద్యార్థుల నిరంతర అభ్యాసాన్ని మద్దతు అందించడం, వారి వ్యక్తిగత ప్రతిభను అభివృద్ధి చేసే విధానాల రూపకల్పనపై నాయకులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ప్రత్యేకంగా, మెంటర్షిప్ మరియు వ్యక్తిగత మార్గదర్శక పద్ధతుల ద్వారా విద్యార్థుల్లో విమర్శనాత్మక ఆలోచనలను ప్రోత్సహించడం ముఖ్యమని నొక్కి చెప్పారు. సమగ్ర బోధన పద్ధతులు: విద్యార్థుల వ్యక్తిగత అవసరాలను అర్థం చేసుకునే లక్ష్యంతో బోధన పద్ధతులను సమగ్రీకరించడం అవసరమని వారు అభిప్రాయపడ్డారు. సమర్థవంతమైన అధ్యాపక శిక్షణతో, నైపుణ్యాధారిత బోధన అభ్యాసంలో విలువైన మార్పులు తీసుకురావచ్చని స్పష్టం చేశారు.



**మూల్యాంకనలో వినూత్నత**

విద్యార్థుల సృజనాత్మకత, ఆలోచనా శక్తి, సమస్యల పరిష్కార సామర్థ్యాలను వెలికితీసే సమగ్ర మూల్యాంకన నమూనాల రూపకల్పన కీలకం అని కూడా వారు అభిప్రాయపడ్డారు. తద్వారా, విద్యార్థుల బలహీనతలను గుర్తించి, వాటిని అధిగమించేందుకు మార్గదర్శకత్వం అందించవచ్చన్నారు.

**శ్రేయస్సుకు ప్రాధాన్యం:**

విద్యార్థుల మానసిక ఆరోగ్యం, ఒత్తిడిముక్త విద్యకు ప్రాధాన్యతనిస్తూ, పాఠ్యేతర కార్యక్రమాలకు సమతుల్యత ఇవ్వాలని నిర్ణయించారు. విద్యార్థుల కోసం ఆనందదాయకమైన విద్యా వాతావరణాన్ని అందించడం కీలకమని పేర్కొన్నారు. జ్ఞానాన్ని ప్రాక్టికల్‌గా ఉపయోగించే విధానాల ద్వారా విద్యార్థులను భవిష్యత్ ప్రపంచానికి సిద్ధం చేయాలని ప్రతిపాదించారు. ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసాలు, వృత్తి శిక్షణలను పాఠ్యాంశాలలో భాగం చేయడం కీలకమని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యాలు, విద్యా విధానాల్లో సమగ్ర దృష్టికోణంతో మార్పులు తీసుకురావడం ద్వారా విద్యార్థుల సత్వర అభ్యాసం సాధ్యమవుతుందని తేల్చారు.

ఫలితంగా ఈ చర్చలో వ్యక్తమైన అభిప్రాయాలు, ప్రతిపాదనలు విద్యా వ్యవస్థ పునర్నిర్మాణానికి కొత్త దిశగా మారాయి. మారుతున్న ప్రపంచానికి యువతను నైపుణ్యాలు, విజ్ఞానంతో సిద్ధం చేయడంలో ట్రస్మా చురుకుగా ముందుకు సాగుతోంది.





# బడ్జెట్‌లో కొత్త ఆదాయ పన్ను చట్టం




**మరింత సరళతరంగా ఉండేలా చర్యలు**

**పాతచట్టంపై అధ్యయనానికి కమిటీ**

**కసరత్తు చేస్తోన్న కేంద్ర ప్రభుత్వం ?**

**న్యూఢిల్లీ,జనవరి 18 :** కొత్త ఆదాయపన్ను చట్టం కోసం కేంద్రం కసరత్తు చేస్తోందని తెలుస్తోంది. ఆదాయ పరిమితి పెంచాలన్న డిమాండ్ మరోవైపు వస్తోంది. ఈ క్రమంలో దీనిని సంస్కరించాలన్న ఆలోచనలో కేంద్రం ఉన్నట్లు సమాచారం. ఆదాయం పన్ను చట్టం-1961 స్థానంలో కొత్త ఆదాయం పన్ను చట్టం రానున్నదా..? అంటే అవుననే సమాధానమే వస్తోంది. వచ్చే బడ్జెట్ పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. 'కొత్త ఆదాయం పన్ను బిల్లును ప్రతిపాదించనున్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఆదాయం పన్ను చట్టాన్ని సరళతరం చేసి కొత్త చట్టం తీసుకొస్తారు. ఐటీ రిటర్న్ దాఖలు చేసే పేజీల సంఖ్యను సుమారు 60శాతం తగ్గించి, సమగ్ర ఆదాయం పన్ను చట్టం రూపొందిస్తారు. 2024 జూలైలో 2024-25 ఆర్థిక సంవత్సర పూర్తిస్థాయి బ్జడెట్ ప్రవేశ పెడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. ఆరు నెలల్లో పాత ఆదాయం పన్ను చట్టం-1961పై సమగ్రంగా సమీక్షిస్తామని ప్రకటించారు. ఈ నెల 31 నుంచి ప్రారంభమయ్యే బ్జడెట్ పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లు ప్రవేశ పెడతారు. కొత్త ఆదాయం పన్ను చట్టం రూపొందిస్తారు తప్ప ప్రస్తుత చట్టానికి సవరణలు కాదని అధికార వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ముసాయిదా బిల్లు కేంద్ర న్యాయశాఖ పరిశీలనలో ఉంది. మలి విడత బ్జడెట్ పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశ పెడతారని తెలుస్తున్నది.బడ్జెట్ పార్లమెంట్ సమావేశాలు జనవరి 31 నుంచి ఏప్రిల్ నాలుగో తేదీ వరకూ జరుగుతాయి. ఈ నెల 31న పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించడంతో పార్లమెంట్ బ్జడెట్ సమావేశాలు మొదలవుతాయి. తొలుత జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకూ కొనసాగుతాయి. ఫిబ్రవరి ఒకటో తేదీన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 సంవత్సరానికి బ్జడెట్ సమర్పిస్తారు. మార్చి 10 నుంచి ఏప్రిల్ నాలుగో తేదీ వరకూ మలి విడుత బ్జడెట్ సమావేశాలు జరుగుతాయి. ఈ బిల్లును పార్లమెంట్ ఉభయ సభలు ఆమోదిస్తే చట్టంగా మారుతుంది.పాత కాలం నాటి ఆదాయం పన్ను చట్టం -1961పై సమీక్షించి సమగ్ర నివేదిక తయారు చేయడానికి కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) ఒక అంతర్గత కమిటీ నియమించింది. సంక్షిప్తంగా, స్పష్టంగా తేలిగ్గా అర్థం చేసుకునే విధంగా ప్రతిపాదిత బిల్లు ఉంటుంది. వివాదాలు, వ్యాజ్యాలు తగ్గించడానికి పరిష్కార మార్గాలు ప్రతిపాదిస్తారు. పాత ఆదాయం పన్ను చట్టంలోని వివిధ అంశాలను సమీక్షించేందుకు 22 స్పెషలైజ్డ్ సబ్ కమిటీలు ఏర్పాటు చేశారు. ఇప్పటికే చట్టం సమీక్షించడానికి ప్రజల నుంచి 6500 సూచనలు వచ్చాయి. ప్రస్తుతం చట్టం 298 సెక్షన్లు, 23 చాప్టర్లు కలిగి ఉంది. ప్రత్యక్ష పన్నులకు సంబంధించిన ఆదాయం పన్ను చట్టం-1961లో వ్యక్తిగత ఆదాయం పన్ను, కార్పొరేట్ పన్ను, సెక్యూరిటీ ట్రాన్సాక్షన్ టాక్స్, గిఫ్ట్ టాక్స్, వెల్త్ టాక్స్ వస్తాయి.

# జనగామలో కోట్లల్లో మోసాలు

**కోస్టా వెల్ గ్రోత్ మొబైల్ యాప్ స్కాం**

**ఆన్లైన్ మొబైల్**

**మోసాలపై ప్రజలు జాగ్రత్త**

**జనగామ ఏ.ఎస్.పి నితిన్ చేతన్**




జనగామ, జనవరి: 18 (రోమింగ్ న్యూస్) జనగామ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగులతో సహా వివిధ వర్గాలకు చెందిన ప్రజలు అనేకమంది ఆన్లైన్ మొబైల్ యాప్ ల వల్ల కోట్లల్లో డబ్బులు పోగొట్టుకొని లబోదిబోమంటున్నారు. కోస్టా మొబైల్ యాప్లొ వేలల్లో పెట్టుబడులు పెడితే లక్షల్లో లాభాలు వస్తాయని అత్యాశకు పోయిన అనేకమంది ప్రభుత్వ ఉద్యోగులు, బ్యాంక్ సిబ్బంది, వ్యాపారులు, ప్రైవేటు ఉద్యోగులు, రియల్ ఎస్టేట్ ఏజెంట్లు, ఉపాధ్యాయులు కోట్ల రూపాయల్లో నష్టపోయినట్లు పోలీసులకు సమాచారం ఉంది. అత్యాశకు పోయి నష్టపోయిన వారు తామ మోసపోయామని గ్రహించినప్పటికీ తమ పరువు పోతుందని నెలరోజులు గా బయటకు రావడం లేదు , అయినప్పటికీ ఒక్కొక్కరుగా జనగామ జిల్లా పోలీసులను సంప్రదిస్తూ కేసులు నమోదు చేస్తున్నారని పోలీసులు చెబుతున్నారు.

**ఒక్కొక్కరుగా మోసపోయిన బాధితులు**

కోస్టా యాప్ కు మోసపోయిన కొంత మంది భాదితులు శనివారం జనగామ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధితులు, పోలీసులు విలేకరులతో మాట్లడుతూ గత నెలలో కోస్టా యాప్ కంపెనీ ప్రదినిధులు అని చెప్పి జనగామ స్థానికులు కొంత మంది ఈ యాప్ గురించి తెలిపారన్నారు, అలాగ జనగామలోని ఓ ఫంక్షన్ హాల్ లో దాదాపుగా 600 మందితో పెద్దయేతున్న కార్యక్రమం నిర్వహించి యాప్ గురించి చెప్పడం జరిగిందని అలాగే కంపెనీ తమకు 70 వేలు జీతం ఇస్తుందని కార్లు బహుమతులు గా వచ్చాయని తాము లక్షల్లో సంపాదించమని ఆకర్శించారాని తెలిపారు, తాము కూడా జనగామ స్థానికులే కదా అని నమ్మి యాప్ లొ జాయిన్ అయ్యమని ఈ యాప్ లొ డబ్బులు పెడితే రెండింతలు అవుతాయాన్ని వంద నుండి మొదలు లక్ష రూపాయలు ఇన్వెస్ట్ చేస్తే అయిదు లక్షల రూపాయల దాకా వస్తాయని జనాలని నమ్మబలికి యాప్ లొ డబ్బులు ఇన్వేస్ట్ చెపించడం జరిగిందని ఇన్వస్ట్ చేసిన తరువాత చాలా రోజుల వరకు అసలు పెట్టిన డబ్బులే రాకపోవడంతో జనగామ కు చెందిన సదరు కోస్టా యాప్ ప్రదినిధులను వెళ్లి అడిగితే తమ ఇంటి పై దాడి చేస్తున్నారని తప్పుడు ఫిర్యాదు పోలీసులకు చేయడం జరిగిందని తెలిపారు అలాగే తమకు జరిగిన మోసాన్ని పూర్తి ఆధారాలతో పోలీసులకు వివరించరన్నారు, ఇలా చాలా మంది మోసపోయారాని పరువు పోతుందనే బాధతో పోలీసులకు ఫిర్యాదు చేస్తలేరని కానీ తమ లాగే ఇంకెవరు కూడా ఇలా మోసపోవద్దు అనే ఉద్దేశం తోనే ధైర్యంతో వచ్చి పోలీస్ స్టేషన్ లొ ఫిర్యాదు చేయటం జరుగుతుందని తెలిపారు.

# జిల్లా ప్రజలు అత్యాశకు పోకుండా ప్రముతంగా ఉండాలి

**జనగామ ఏ ఎస్ పి పండరీ చేతన్ నితిన్**

జనగామ జిల్లా ఏ ఎస్ పి పండరి చేతన్ నితిన్ శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ కోస్టా వెల్ గ్రోత్ యాప్ లొ డబ్బులు ఇన్వెస్ట్ చేసి మోసపోయామని భాదితులు పిర్యాదు చేయడం జరిగిందని, ఇలాంటి పర్మిషన్ లేని మోసపూరిత మొబైల్ యాప్ లలో ప్రజలు డబ్బులు ఇన్వెస్ట్ చేయొద్దని, అత్యధిక పోకుండా అప్రమత్తంగా ఉండాలని ఆయన ప్రజలకి విజ్ఞప్తి చేశారు. చేస్తున్నాం ఈ కేసు విషయం లొ విచారణ జరిపి చర్యలు మోసానికి కారకులైన స్థానికులను శిక్షిస్తామని, అలాగే బాధితులకు న్యాయం జరిగేలా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.



ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం
19 జనవరి
2025





# స్థానిక సంస్థ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ

**హైదరాబాద్, జనవరి 18 :** తెలంగాణలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పోటీపై కేంద్ర మంత్రి, టీ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తోందని ఆయన స్పష్టం చేశారు. నాంపల్లిలోని బీజేపీ కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించిన కిషన్ రెడ్డి.. బీజేపీ అధ్యక్ష పదవిపైన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీజేపీ అధ్యక్షుడిగా ఎంపిక కావాలంటే తప్పకుండా ఆర్ఎస్ఎస్ బ్యాక్‌గ్రౌండ్ ఉండాల్సిన అవసరం లేదని చెప్పారు. రెండుసార్లు బీజేపీ క్రియాశీలక సభ్యత్వం ఉన్న చాలు లేదా రెండుసార్లు బీజేపీ గుర్తుపై పోటీ చేసినా సరిపోతుందని క్లారిటీ ఇచ్చారు. మేడ్చల్ ఎంపీ ఈటల రాజేందర్ కూడా బీజేపీ అధ్యక్ష రేసులో ఉంటారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని అధిష్ఠానమే నిర్ణయిస్తుందని.. హైకమాండ్ డెసిషనే ఫైనల్ అని తేల్చి చెప్పారు. కేసీఆర్ తర్వాత బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎవరో అందరికి తెలుసని.. అదే బీజేపీ తర్వాత అధ్యక్షుడు ఎవరో బీఆర్ఎస్ చెప్పగలదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌లో నిర్ణయాలు డైనింగ్ టేబుల్‌పై జరుగుతాయని ఎద్దేవా చేసిన కిషన్ రెడ్డి.. బీజేపీలో అలా కాదని అన్నారు.



తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేశామని సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు చెబుతున్నాడని.. అసలు రేవంత్ రెడ్డి చెబితే ఢిల్లీ ప్రజలకు కాంగ్రెస్‌కు ఓటేస్తారా? అని నిలదీశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావని కిషన్ రెడ్డి జోస్యం చెప్పారు. ఉచితాలకు బీజేపీ వ్యతిరేకం కాదని.. కానీ ప్రజలను మోసం చేయకుండా రాష్ట్ర ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకుని హామీలు ఇవ్వాలని సూచించారు. అలా కాకుండా అడ్డగోలు హామీలు ఇచ్చి రాష్ట్రాని దివాలా తీయించే పరిస్థితులు తీసుకురావొద్దని సూచించారు. ఇక, నిజామాబాద్‌లో కాంగ్రెస్ వల్లే జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు అయ్యిందన్న కాంగ్రెస్ నాయకులను ఈడ్చి కొట్టాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు కిషన్ రెడ్డి.

## హైడ్రా చట్టం పాతదే!

చెరువుల ఆక్రమణను అరికట్టే చట్టం గతంలోనూ ఉందని, పాత చట్టానికే కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా అని పేరు పెట్టిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేని స్థితిలో ఉందని విమర్శించారు. ఏడు నెలలుగా జీహెచ్ఎంసీ పరిధిలో వీధిలైట్ల నిర్వహణకు నిధులు రావడం లేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను అప్పుల రాష్ట్రంగా చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం దానిని కొనసాగిస్తోందన్నారు. మెట్రో రైల్ రెండో దశకు కేంద్ర ప్రభుత్వం నుంచి సాయం అందుతోందన్నారు. ఇది తమ బాధ్యత అని పేర్కొన్నారు.

# హౌసింగ్ బోర్డు భూములు అమ్మేందుకు రంగం సిద్ధం

- స్థలాలు అమ్మితే ఊరుకునేది లేదు
- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హెచ్చరిక



**హైదరాబాద్, జనవరి 18 :** అడ్డగోలుగా ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ఆపసోపాలు పడుతున్న రేవంత్ రెడ్డి సర్కారు హౌసింగ్ బోర్డు భూములను అమ్మేందుకు రంగం సిద్ధం చేసిందని బిఆర్ఎస్ మండిపడుతోంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న హౌసింగ్ బోర్డు, రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ పరిధిలోని ఇండ్ల స్థలాలు, అమ్ముడుపోని ఎ÷-లాట్లను వేలం వేస్తున్నది. తద్వారా రూ.3,500 కోట్లకు పైగా నిధుల సమీకరించాలని లక్ష్యం పెట్టుకున్నది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో హౌసింగ్ బోర్డు స్థలాల అమ్మకాలపై కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పందించారు. భూములను అమ్ముకుంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో హౌసింగ్ బోర్డును అభివృద్ధి చేశామన్నారు. 24 ఎకరాల హౌసింగ్ బోర్డు భూములను సుప్రీంకోర్టుకు వెళ్లి కాపాడుకున్నామని చెప్పారు. ఆ భూములను అభివృద్ధి చేయడం మానేసిన కాగ్రెస్ ప్రభుత్వం.. భూములను అమ్మి హైదరాబాద్‌ను నాశనం చేస్తున్నదని విమర్శించారు. 6 గజాల నుంచి 30 గజాల వరకు వేలం నిర్వహించడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రయోజనాల కోసం హౌసింగ్ బోర్డు స్థలాన్ని వదిలేయాలని చెప్పారు. ఈ నెల 24న జరగనున్న వేలం పాటను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ఆర్థిక లోటును పూడ్చుకునేందుకు ప్రభుత్వ భూములను అమ్మకానికి పెడుతున్నది రేవంత్‌రెడ్డి సర్కారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న హౌసింగ్ బోర్డు, రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ పరిధిలోని ఇండ్ల స్థలాలు, అమ్ముడుపోని ఎ÷-లాట్లను వేలం వేసి రూ.3,500 కోట్లకు పైగా నిధుల సమీకరణకు సిద్ధమైంది. దీనికి సంబంధించిన నోటిఫికేషన్ త్వరలో విడుదల కానుంది. ఈ వేలం ద్వారా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలో, హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) పరిధిలో మొత్తం 1,400కు పైగా ఓపెన్ ఎ÷-లాట్లు (100-500 చదరపు గజాల మధ్య), కరీంనగర్, ఖమ్మం, గద్వాల తదితరజిల్లాల్లో అమ్మకానికి సిద్ధం చేశారు. వీటితోపాటు ఇంకా పూర్తికాని 361 ఇండ్లు అమ్మకానికి పెట్టారు. పోచారం, బండ్లగూడ, నాగోల్ సమీపంలోని రాజీవ్ స్వగృహ గేటెడ్ టౌన్‌షిప్‌లు, జవహర్‌నగర్, గాజులరామారం తదితర ప్రాంతాల్లో ఇంకా అమ్ముడుపోని 700 ఎ÷-లాట్లను కాంగ్రెస్ సర్కారు అమ్మే ప్రయత్నం చేస్తున్నది. ఈ ఎ÷-లాట్లు 2007 నుంచి ఇప్పటివరకు అమ్ముపోకుండా ఉన్నాయి. 54 కేపీహెచ్‌బీ ఎ÷-లాట్లకు ఈ నెల 24న, గచ్చిబౌలి, బాలాజీనగర్, భరత్‌నగర్‌లోని ఏడు ఎ÷-లాట్లకు ఈ నెల 30న, రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రావిర్యాలలోని 42 ఎ÷-లాట్లకు వచ్చేనెల 5న వేలం నిర్వహించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మిగతా వాటికి ఫిబ్రవరిలో, మార్చిలో వేలం వేయనున్నట్టు తెలిసింది. ఆర్బీఐ నుంచి అప్పుచేసినా బండి నడవకపోవడంతో ఆర్థికలోటును ఎదుర్కోవడానికి ప్రభుత్వం ఇండ్లస్థలాలు, అమ్ముడుపోని ఎ÷-లాట్లను వేలం ద్వారా విక్రయిస్తున్నది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో నవంబర్ వరకు రాష్ట్ర ఆదాయం రూ.1.03 లక్షల కోట్లుగా ఉన్నది. నిరుడు ఇదే కాలంలో రూ.1.11 లక్షల కోట్లు వచ్చింది. నవంబర్ చివరి నాటికి మొత్తం ఆదాయం సుమారు రూ.1.41 లక్షల కోట్లు ఉండగా, వ్యయాలు రూ.1.38 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. ఈలోగా రూ.2,621 కోట్ల రుణాలు, చెల్లింపుల కోసం ఖర్చుచేశారు. దాంతో రాష్ట్రానికి రూ.14,288 కోట్ల ఆదాయ లోటు, రూ.37,850 కోట్ల ఆర్థిక లోటు ఏర్పడింది. ఈ లోటును స్థలాలు, ప్లాట్ల వేలం ద్వారా పూడ్చుకోవాలని భావిస్తున్నది.

# పెంచి పోషించిన ఉగ్రవాదమే పాక్‌ను దహిస్తోంది

**సీమాందర ఉగ్రవాదం ఇప్పుడు శాపంగా మారింది**

**పాకిస్థాన్‌పై మండిపడ్డ విదేశాంగ మంత్రి జైశంకర్**



**ముంబయి, జనవరి 18:** తాను పెంచి పోషించిన ఉగ్రవాదమే ఇప్పుడు క్యాన్సర్‌లా దహించి వేస్తోందని పాకిస్థాన్‌పై భారత విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ మరోసారి విరుచుకుపడ్డారు. ఉగ్రవాదాన్ని 'క్యాన్సర్' వ్యాధితో పోల్చిన ఆయన.. పాక్ పెంచి పోషించిన ఉగ్రవాదం ఇప్పుడు ఆ దేశ ప్రజలనే కబళిస్తోందని విమర్శించారు. ముంబయిలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న జైశంకర్.. దాయాదిపై విమర్శలు గుప్పించారు. ' మన పొరుగున ఉన్న పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోంది. అదే ఇప్పుడు వారి పాలిట శాపమైంది. అది క్రమంగా ఆ దేశ రాజకీయాల్లోకీ ప్రవేశిస్తోంది. సీమాంతర ఉగ్రవాదాన్ని అణచివేయాలని భారత్ సహా పలుదేశాలు కోరుతున్నాయి.' అని జైశంకర్ తెలిపారు. అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని, ఈ విషయంలో ఎలాంటి వెనుకబాటుకు తావివ్వకూడదని సూచించారు. పాశ్చాత్య విధానానికి భారత్ వ్యతిరేకమైనప్పటికీ.. వ్యూహాత్మక ప్రయోజనాల కోసం మద్దతిస్తుందని పేర్కొన్నారు. ఆయుధీకరణ విషయంలో భారత్ స్వావలంబన పెంచుకోవాల్సిన అవసరముందన్నారు. భారత్‌ను 'విశ్వబంధు'గా అభివర్ణించిన జైశంకర్.. స్నేహాన్ని పెంచుకుంటూ, సమస్యలను తగ్గించుకుంటూ ప్రపంచ వేదికపై భారత్ ఓ నమ్మకమైన భాగస్వామిగా వ్యవహరిస్తోందని చెప్పారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. పరస్పర గౌరవం, ప్రయోజనాలు, సుహృద్భావ సంబంధాలు అనే మూడు అంశాలే భారత దౌత్య విధానమని స్పష్టం చేశారు. గత పదేళ్లలో వివిధ దేశాలతో జరిగిన ఒప్పందాలు, ప్రపంచ వేదికలపై భారత్‌కు దక్కిన గుర్తింపే అందుకు నిదర్శనమని చెప్పారు.

# అరవింద్ కేజ్రీవాల్ కారుపై దాడి..

## బీజేపీ గూండాల పనిగా ఆప్ ఆరోపణ

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధిపతి, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కారుపై దాడి జరిగింది. ఎన్నికల ప్రచారం సందర్భంగా ఆయన ఉన్న వాహనంపై రాళ్లు విసిరారు. బీజేపీ అభ్యర్థి పర్వేష్ వర్మ గూండాల పనిగా ఆప్ ఆరోపించింది. అయితే దీనిని ఆయన ఖండించారు. కేజ్రీవాల్ కారు ఇద్దరు యువకులను ఢీకొట్టిందని విమర్శించారు. న్యూఢిల్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న అరవింద్ కేజ్రీవాల్ శనివారం ఆ ప్రాంతంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొందరు వ్యక్తులు ఆయన వాహనాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించారు. అలాగే అరవింద్ కేజ్రీవాల్ ఉన్న కారుపై రాళ్లు విసిరారు. అప్రమత్తమైన పోలీసులు కేజ్రీవాల్ కారును అక్కడి నుంచి పంపివేశారు. కాగా, అరవింద్ కేజ్రీవాల్ కారుపై దాడికి సంబంధించిన వీడియో క్లిప్‌ను సోషల్ మీడియాలో ఆప్ పోస్ట్ చేసింది. బీజేపీ అభ్యర్థి పర్వేష్ వర్మ గూండాలు ఈ చర్యకు పాల్పడినట్లు ఆరోపించింది. 'ఓటమి భయంతో బీజేపీ ఆందోళన చెందుతోంది. అరవింద్ కేజ్రీవాల్‌పై దాడికి తన గూండాలను ఉపయోగించింది. అరవింద్ కేజ్రీవాల్ ప్రచారం చేస్తున్నప్పుడు బీజేపీ అభ్యర్థి పర్వేష్ వర్మ గూండాలు ఇటుకలు, రాళ్లతో దాడి చేశారు. ఆయనను గాయపరిచేందుకు ప్రయత్నించారు. కేజ్రీవాల్ ప్రచారం చేయకుండా చేయాలనుకున్నారు. బీజేపీ వ్యక్తుల పిరికి దాడికి కేజ్రీవాల్ భయపడరు. ఢిల్లీ ప్రజలు మీకు తగిన సమాధానం ఇస్తారు' అని ఎక్స్‌లో పేర్కొంది. మరోవైపు ఆప్ ఆరోపణలను బీజేపీ అభ్యర్థి పర్వేష్ వర్మ ఖండించారు. అరవింద్ కేజ్రీవాల్ వాహనం ఇద్దరు యువకులను ఢీకొట్టిందని ఆరోపించారు. 'ప్రజలు ప్రశ్నలు అడుగుతుండగా, అరవింద్ కేజ్రీవాల్ తన కారుతో ఇద్దరు యువకులను ఢీకొట్టారు. వారిద్దరినీ లేడీ హార్డింగ్ ఆసుపత్రికి తరలించారు. ఓటమిని ఎదురుగా చూసిన ఆయన, ప్రజల ప్రాణాల విలువను మరిచిపోయారు. నేను ఆసుపత్రికి వెళుతున్నా' అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు.



# తెలంగాణలో టీడీపీని బలోపేతం చేస్తాం : నారా లోకేశ్

**హైదరాబాద్: జనవరి 18:** తెలంగాణలో టీడీపికి ఇంకా ఎనలేని ఆదరణ ఉందని, త్వరలోనే టీడీపీకి పూర్వ వైభవం తేస్తామని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీని మళ్లీ విస్తరిస్తామని, ఈ దిశగా చర్చలు జరుపుతున్నామన్నారు. త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ ఎన్టీఆర్ ఘాట్ వద్ద నారా లోకేశ్ నివాళి అర్పంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో 1.60 లక్షల మంది టీడీపీ సభ్యత్వం తీసుకున్నారని, పార్టీపై తెలంగాణ ప్రజలకు ప్రేమ, ఆశ ఉందంటూ వ్యాఖ్యానించారు. ఇక్కడ పార్టీని బలోపేతం చేయడమే తమ లక్ష్యమని చెప్పారు. తెలంగాణలో టీడీపీపై ప్రజలకు ఎంతో ప్రేమ ఉన్నదని, స్వచ్ఛందంగా 1.6 లక్షల మంది సభ్యత్వాలు పొందడమే దానికి ఉదాహరణ అని చెప్పారు. తమకు ఇక్కడ ఒక్క ఎమ్మెల్యే కూడా లేకపోయినా ఇంతమంది సభ్యత్వం తీసుకున్నారని వెల్లడించారు. రాబోయే రోజుల్లో ఇక్కడ కూడా పార్టీ కార్యకలాపాలు ప్రారంభిస్తామన్నారు.

# అమలు కానీ హామీలపై ఢిల్లీలో పచ్చి అబద్ధాలు

**తెలంగాణలా ఢిల్లీ ప్రజలను మోసం చేయాలని కుట్ర : మాజీ మంత్రి హరీశ్‌రావు**



**హైదరాబాద్, జనవరి 18:** ఇచ్చిన హామీలు అమలు చేశామని ఢిల్లీకి వెళ్లి అబద్ధాలు ప్రచారం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పచ్చి అబద్ధాలు ఆడుతున్నారని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఎన్నికల సమయంలో తెలంగాణ ఎలాగైతే మోసం చేశారో అలాగే ఢిల్లీ ప్రజలను కూడా మోసం చేయాలని చూస్తున్నారని అన్నారు. ఒకటో తేదీనే వేతనాలు చెల్లిస్తామని అధికారంలోకి వచ్చిన మీకు చిరు ఉద్యోగుల కష్టాలు కనిపించకపోవడం దురదృష్టకరమని అన్నారు. నాలుగు నెలలుగా పంచాయతీ కార్మికులు, మూడు నెలలుగా ఉద్యోగులు, నెల గడిచినా మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు వేతనాలు అందక వెతలు పడుతున్నారని హరీశ్‌రావు తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్, ఏపీఓలు ఇలా వేల మంది చిరు ఉద్యోగులు జీతాలు ఇవ్వాలని ప్రభుత్వానికి దరఖాస్తులు పెట్టుకున్న దయనీయ పరిస్థితి నెలకొందని అన్నారు. దాదాపు అన్ని జిల్లాల్లో ఇదే పరిస్థితి ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. నెలలు గడిచినా వేతనాలు రాకపోవడంతో కుటుంబ పోషణ భారమై, అప్పుల పాలవుతున్నారని తెలిపారు. కండ్లు కాయలు కేసులా జీతాల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. కుర్చీ కాపాడుకోవడం కోసం ఢిల్లీకి చక్కర్లు కొట్టడం, విదేశాలకు వెళ్లి వేల కోట్ల పెట్టుబడులు తెస్తున్నామనే డబ్బా ప్రచారం చేసుకోవడం మానేసి పాలనపై దృష్టి సారించాలని సూచించారు. ఇప్పటికైనా చిరు ఉద్యోగులందరికీ సకాలంలో వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# తెలంగాణకు కాంగ్రెస్ చేసిన పాపాలు అంతా ఇంత కాదు

**కాలువల తవ్వమంటే గత్వాన్ని తవ్వుతున్నారు : మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్**



**హైదరాబాద్, జనవరి 18:** తెలంగాణకు కాంగ్రెస్ నాయకులు చేసిన పాపాలు అంతా ఇంత కాదని, కాంగ్రెస్ పాలనలో తెలంగాణ కుంటుపడిందని ఒక్కసారి గతాన్ని చూసుకోవాలని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. కాంగ్రెస్ నేతలను కాలువలు తవ్వమంటే గతాన్ని తవ్వుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ తెలంగాణకు సాగునీటి రంగం విషయంలో చేసిన పాపాలు తవ్వితే పుట్టల నుంచి పాములు వచ్చినట్టు వస్తాయని అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. బ్రిజేష్ ట్రిబ్యునల్ తాజా మధ్యంతర ఉత్తర్వులు ముమ్మాటికీ కేసీఆర్ ఘనతే అని ఆయన స్పష్టం చేశారు. పదేళ్ల కేసీఆర్ పాలనలోనే మహబూబ్‌నగర్ అభివృద్ధి జరిగిందని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. బీఆర్ఎస్ ఏ పనిచేయలేదని అనే మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎవరైనా సరే తమ పదవులకు రాజీనామా చేసి ఎన్నికల్లో గెలిచి చూపించాలని సవాలు విసిరారు. విభజన చట్టం సెక్షన్ 89 కాంగ్రెస్ తెచ్చింది కాదా.. దాని ప్రకారం కృష్ణా జలాల పంపిణీకి కేసీఆర్ ఒప్పుకుంటే బ్రిజేష్ ట్రిబ్యునల్ తాజా ఉత్తర్వులు వచ్చేవా అని శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోపే సెక్షన్ 3 ప్రకారం నీళ్ల పంపిణీ జరగాలని కేంద్రానికి లేఖ రాశారని గుర్తుచేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని సూచించారు. కేసీఆర్‌ను ఇంకా విమర్శిస్తూ ఉంటే ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చిన ఘనత కేసీఆర్‌దే అని ఆయన కొనియాడారు. కేసీఆర్ హయాంలో పాలమూరులోని పది లక్షల ఎకరాలకు నీళ్లిచ్చామని శ్రీనివాస్ గౌడ్ గుర్తుచేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఒకసారి రికార్డులను తెప్పించుకోవాలని సూచించారు. పాలమూరు నుంచి వలసలు తగ్గించింది కేసీఆర్ కాదా ని ప్రశ్నించారు. పాలమూరు వెనకబడటానికి ఎక్కువ కాలం పాలించిన కాంగ్రెస్‌దే పాపం అని ఆయన విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు డీపీఆర్ ను కేంద్రం వెనక్కి పంపడానికి కుట్రదారులు ఎవరో ముందు ఉత్తమ్ కనిపెట్టాలని అన్నారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం
19 జనవరి
2025




# మంచుగడ్డలా కరిగిపోతున్న విపక్షాల ఐక్యత




విపక్షాలు ఉమ్మడిగా ప్రజల సమస్యలపై పోరాడడంలో పూర్తిగా విఫలం అయ్యాయి. పార్లమెంట్ గత శీతాకా సమావేశాల్లో అర్థం లేని చర్చతో అర్థాంతరంగా ముగించేలా చేశారు. రేపటి బడ్జెట్ సమావేశాలు కూడా ఇంతకన్నా గొప్పగా ఉంటాయనుకోవడం భ్రమే. ఎందుకంటే విపక్షాలు ఒక ఎజెండాతో పోతున్నాయి. అధికారపక్షం మరో ఎజెండాతో వస్తోంది. ఈ క్రమంలో అసలు ప్రజల సమస్యలు పక్కకు పోతున్నాయి. దేశం అనేకానేక సమస్యలు ఎదుర్కొంటున్న వేళ అధికార పక్షం వాటిని పక్కకు పోయేలా చేస్తోంది. చర్చకు రాకుండా చేస్తోంది. ఈ క్రమంలో అధికార పక్షాన్ని నిలదీసే శక్తియుక్తులు విపక్షాల్లో కనిపించడం లేదు. కేవలం రచ్చ చేయడం, వాకౌట్ చేయడం, పార్లమెంట్ ముందు ధర్నా చేయడమే తమ పోరాటంగా మలచు కుంటున్నారు. అందరి లక్ష్యం అధికారమే తప్ప.. దేశం, ప్రజలు అన్న ఎజెండా కనిపించడం లేదు. బహుశా ఇంతటి దౌర్భాగ్య పరిస్థితి భారతదేశంలో మునుపెన్నడూ లేదు. ప్రజలను పట్టించుకోని పాలకులు, ప్రతిపక్షాలను చూస్తున్నాం. ప్రతిపక్షమంటే విమర్శలు చేయడం, పాలకపక్షం అంటే అధికారాన్ని తనివితీరా అనుభవించడం అన్నది రూఢి చేసుకున్నారు. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్‌తో విపక్షాలను ఐక్యం చేసినా అది బలంగా ముందుకు సాగలేక పోతోంది. గత పదేళ్లుగా పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న తీరు చూస్తుంటే ఇది అర్థం చేసుకోవచ్చు. ప్రధాన సమస్యవేవీ చర్చించవడం లేదు. ద్రవ్యోల్బణం, రూపాయి పతనం, ధరల పెరుగుదల, నిరుద్యోగం వంటివి ఎన్నో సమస్యలు దేశాన్ని పట్టిపీడిస్తున్నాయి. నిజానికి పాలకపక్షం గట్టిగా ఉంటే అధికారపక్షం భయంగా ఉంటుంది. నిర్ణయాలు తీసుకునే ముందు జాగ్రత్త వహిస్తుంది. అయితే మోడీ అధికారం చేపట్టాక ఆయనకు అన్నీ కలసి వస్తున్నాయి. గట్టిగా విపక్షం లేకుండా పోయింది. విపక్షం ఉన్నా నిలదీయలేదన్న భరోసా దక్కింది. అసలు పార్లమెంట్‌కు వచ్చి గట్టిగా నిలబడి సమాధానం చెప్పే అవకాశం కూడా మోడీ కల్పించుకోవడం లేదు. పార్లమెంట్ సమావేశాల సమయంలో మోడీ ఎప్పుడూ కనిపించడం లేదు. ఇక ఏదైనా సమస్య లేవనెత్తితే ఎదురుదాడి రాజకీయాలతో సరిపుచ్చు తున్నారు. ఇలా దేశం అంటే పాలకులు,ప్రతిపక్షం అన్న విధంగా మారింది. ప్రజలు, వారి సమస్యలు, దేశం గాలికి ఎగిరిపోయింది. ఈ క్రమంలో విపక్షాల మధ్య ఐక్యత కూడా ఐసుగడ్డలా కరిగిపోతోంది. ఢిల్లీ ఎన్నికల్లో ఇండియా కూటమి కనిపించడం లేదు. పార్లమెంట్ ఎన్నికల వరకే కూటమి అని ప్రధాన పార్టీల నేతలు ఇప్పటికే వ్యాఖ్యానించారు. కాబట్టి ఇకముందు కూటమి అన్నది ఉండదు. మొత్తంగా ఇండియా కూటమి మూడునాళ్ల ముచ్చటే అని తేలిపోయింది. విభిన్న సిద్ధాంతాలు, అభిప్రాయాలు గల దాదాపు 24 పార్టీలు ఏకంకావడమే గొప్ప. జెడి(యు) అధినేత నితీశ్ కుమార్ సూచనతో కేంద్రంలో బిజెపిని 2024 పార్లమెంటు ఎన్నికలలో ఓడించడమే లక్ష్యంగా కూటమి ఏర్పడింది. అనూహ్యంగా నితీశ్ మోడీ చంకలో చేరడంతో కూటమిలో కాంగ్రెస్ పెద్దన్నపాత్ర వహించాల్సి వచ్చింది. కూటమి కన్వీనర్‌గా నితీశ్ కుమార్‌ను ఎన్నుకోవా లన్న భావన అదిలోనే దెబ్బతింది. ఫైర్ బ్రాండ్‌గా పేరుపొందిన మమతా బెనర్జీ మొదటినుంచి ఇండియా కూటమిపట్ల పెద్దగా ఆసక్తి చూపలేదు. కాంగ్రెస్ పెత్తనం ఆమెకు అసలే ఇష్టం లేదు. ఇక కమ్యూనిస్టల పాత్ర కూడా అంతంతమాత్రమే. ఏచూరి మరణంతో అదికూఆడా లేకుండా పోయింది. బెంగాల్‌లో అసెంబ్లీ గానీ, పార్లమెంటు ఎన్నికలు గానీ ఏ ఎన్నికల్లో అయినా ఒంటరిపోరే తమ సిద్ధాంతంగా లెఫ్ట్ పార్టీల నేతలు ఎంచుకున్నారు. బెంగాల్‌లో 34 ఏళ్లు అధికారంలో ఉన్నా.. నానాటికీ వామపక్షాలు కనుమరుగు అవుతున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ పొత్తులో ఒక్క అసెంబ్లీ సీటు గెలిచారు. ఎపిలో అలాంటి అవకాశం కూడా లేదు. దేశవ్యాప్తంగా కమ్యూనిస్టులకు కాలం చెల్లింది. బెంగాల్‌లో 48ఏళ్లుగా అధికారానికి దూరమై ఏ ఏటికాయేడు పతనమై.. ప్రస్తుతం నామమాత్రంగా మిగిలిన కాంగ్రెస్, కమ్యూనిస్ట్ లతో కలిసినా కనీసం ఏ ఎన్నికలలోనూ విజయాన్ని అందుకోలేకపోయారు. పార్లమెంటు ఎన్నికల నాటికి కూటమిలో కీలక పార్టీలు బిజెపికి దీటుగా ఒకే ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టాలన్న లక్ష్యం లేకుండా పోయింద. ఆమ్‌ఆద్మీ పార్టీ కేజీవ్రాల్ పరిస్థితి మరోలా ఉంది. ఇష్టం లేకుండానే కూటమిలో చేరినా...లోక్‌సభ ఎన్నికల నాటికి ఢిల్లీలో పొత్తు.. పంజాబ్‌లో లేదు అన్నట్లు వ్యవహరించారు. ఇప్పుడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఒంటరి పోరాటానికే సిద్ధమయ్యారు. ఆయనకు సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్, మమతా బెనర్జీలు మద్దతు పలికారు. ఢిల్లీలో కాంగ్రెస్ కన్నా ఆప్ బలంగా ఉందన్న వాదనను వీరు తీసుకునివచ్చారు. కాంగ్రెస్‌తో ఉన్నట్లే ఉన్నా.. ఎప్పటికప్పుడు ఆ పార్టీకి చెక్ పెట్టే ధోరణిలోనే అఖిలేశ్ వ్యవహరించారు. మధ్యప్రదేశ్, హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర ఓటమితో ఆ పార్టీపై ప్రతిపక్షాలలో ముఖ్యంగా కూటమి పార్టీలలో పూర్తిగా నమ్మకంపోయింది. కాంగ్రెస్‌కు దాదాపు అన్ని పార్టీలు దూరమవుతున్నాయి. జమ్మూకశ్మీర్÷-లో కాంగ్రెస్ నేషనల్ కాన్ఫరెన్స్ కలిసినా, మహబూబా ముఫ్తీ ఒంటరి పోరుకు దిగారు. వయో భారం, అనారోగ్యం కారణంగా నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అధినేత శరద్ పవార్ అంత చురుగ్గా రాజకీయాల్లో పాల్గొనడం లేదు. ఎన్‌సిపిను అజిత్ పవార్‌వర్గం చీల్చిన తర్వాత మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత శరద్ పవార్ ఇంటికే పరిమితమయ్యారు. తాజాగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలతో ఇండియా కూటమి పూర్తిగా రద్దయి పోయినట్లయింది. ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ రెండు టర్మ్‌లుగా అధికారంలో ఉంటోంది. పదేళ్లుగా కాంగ్రెస్ ఒక అసెంబ్లీ స్థానం కూడా గెలవలేదు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు బిజెపి, ఆమ్‌ఆద్మీ పార్టీకి మధ్యే అన్నట్లుగా కన్పిస్తున్నాయి. దీంతో కాంగ్రెస్ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరి పోటీకి సిద్ధమైంది. ఇదో రకంగా ఆప్‌ను దెబ్బతీసే చర్యగానే చూడాలి. ఢిల్లీలో బిజెపి అధికారంలోకి రాకుండా చూడాలంటే.. ఆమ్‌ఆద్మీ పార్టీకి గంపగుత్తగా మద్దతు ఇవ్వాలని ఇండియా కూటమిలో కీలక పార్టీలు నిర్వహించాయి. దీంతో సమాజ్‌వాదీ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్, ఆర్‌జెడి, శివసేన ఉద్ధవ్ పార్టీ ఆమ్‌ఆద్మీ పార్టీకే మద్దతుగా నిలిచాయి. దీంతో కాంగ్రెస్ ఏకాకి అయింది. ఆ పార్టీకి ఆఖరుకు నేషనల్ కాన్ఫరెన్స్ కూడా దూరమైంది. ఇండియా కూటమి అన్నది కేవలం పార్లమెంటు ఎన్నికల కోసం ఏర్పడిం దని ఆయన ప్రకటించారు కూడా. దీంతో ఇండియా కూటమి ముక్కచెక్కలైనట్లు స్పష్టమైంది. అయితే కూటమి కట్టడం వల్ల మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు లాభించిందనే చెప్పాలి. అవసానదశలో ఉన్న ఆ పార్టీ విపక్ష స్థాయికి ఎదిగింది. ఇప్పుడు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా అన్ని పార్టీలు కూటమి నుంచి వైదొలిగినా కాంగ్రెస్‌కు వచ్చే నష్టం లేదు. కుటుంబం లోని ముగ్గురు సభ్యులు పార్లమెంటులో ప్రవేశించారు. ఇలా అన్ని పార్టీలు కుటుంబపార్టీలుగా మారాయి. కాబట్టి ప్రజలకన్నా కుటుంబ సమస్యలకే వీరు ప్రాధాన్యం ఇస్తున్నారు. పార్లమెంటులో సమస్యలపై చర్చ కూడా అందుకే మొక్కుబడిగా సాగుతున్నాయి. విపక్షాల అనైక్యతను మోడీ తనకు అనుకూలంగా మలచుకుని మూడోసారి ప్రధానిగా దేశాన్ని ఏలుతున్నారు. ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షాలు కూడా మోడీని నిలదీసే విషయంలో ముందుకు రారని తేలిపోయింది. మొత్తంగా అధికార పక్షాన్ని గట్టిగా నిలదీసే విపక్షం దేశం లేకపోవడం ప్రజల దౌర్భాగ్యం కాక మరోటి కాదు.

# ఉగాది నుంచి గద్దర్ అవార్డుల పంపిణీ

## సినిమా నిర్మాణంలో ప్రపంచ గమ్యస్థానంగాహైదరాబాద్
## అవార్డుల కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్,జనవరి 18 : ఈ ఏడాది ఉగాది నుంచి గద్దర్ తెలంగాణ చలనచిత్ర అవార్డులను అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది, అందుకు తగిన విధంగా కమిటీ సభ్యులు, అధికారులు వేగంగా ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన గద్దర్ అవార్డుల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. భాషలో నిర్మించిన ఉత్తమ చిత్రాలను గుర్తించి, ప్రశంసిస్తూ అవార్డులు అందజేయనున్నట్లు తెలిపారు. జాతీయ సమైక్యత, ఐక్యతను పెంపొందించే సాంస్కృతిక, విద్యా, సామాజిక ఔచిత్యం కలిగిన అత్యున్నత సాంకేతిక నైపుణ్యం, మానవతా విలువలతో కూడిన చిత్రాల నిర్మాణాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో అవార్డులు అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అవార్డుల కోసం లోగోతో సహా విధి విధానాలు, నియమ, నిబంధనల పై కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డుల కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అవార్డుల పంపిణీ కార్యక్రమాన్ని జాతీయస్థాయి కార్యక్రమాల తరహాలో నిర్వహించాలని డిప్యూటీ సీఎం సూచించారు. కల్చరల్ ఐకాన్ గద్దర్ ప్రతిదీ పెంచేలా అవార్డుల లోగోలు రూపొందించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. సినిమా నిర్మాణంలో హైదరాబాద్‌ను ప్రపంచ గమ్యస్థానంగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గత పది సంవత్సరాలపాటు రాష్టాన్ని పరిపాలించిన వారు చిత్ర పరిశ్రమను నిర్లక్ష్యం చేశారు, అవార్డుల పంపిణీ జరగలేదని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో సినిమాల నిర్మాణాన్ని ప్రోత్సహించే అవార్డులను ప్రతి ఏటా అందజేయాలని నిర్ణయించి గద్దర్ తెలంగాణ సినిమా అవార్డులు ఈ ఉగాది నుంచి ప్రతి సంవత్సరం ఇవన్నట్టు తెలిపారు. ఫీచర్ ఫిల్మ్ లు, బాలల చిత్రాలు, తెలుగు సినిమాపై పుస్తకాలు వంటి వివిధ విభాగాల కింద అవార్డులు ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. అవార్డులలో నగదు పురస్కారంతో పాటు ప్రశంసా పత్రం కూడా అందచేస్తారు. గద్దర్ అవార్డుకు సంబంధించి లోగోను కూడా రూపొందించాలని సమావేశంలో నిర్ణయించారు.ఈ సమావేశంలో టీఎఫ్‌డీసీ చైర్మన్ దిల్‌రాజు, ఎండీ డాక్టర్ హరీశ్, ఈడీ కిషోర్‌బాబు, కమిటీ చైర్మన్ బీ నర్సింగ్‌రావు, కమిటీ సభ్యులు జయసుధ, తమ్మారెడ్డి భరద్వాజ్, హరీశ్ శంకర్, వందేమాతరం శ్రీనివాస్, గుమ్మడి వెన్నెల, అల్లాణి శ్రీధర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# సొంతంగా ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణ

**మరమ్మత్తులు చేపట్టాలని మంత్రి లోకేశ్ ఆదేశం**

**దివంగత నేత ఎన్టీఆర్‌కు కుటుంబ సభ్యుల నివాళి**



**హైదరాబాద్, జనవరి 18:** ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణపై ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్‌కు లోకేశ్ చేరుకున్నారు. దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఘాట్ వద్ద లోకేశ్ నివాళులు అర్పించారు. అయితే ఘాట్ నిర్వహణను చూసి ఆయన తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఘాట్ గోడలు, పైకప్పు పెచ్చులు ఊడిపోవడం, గార్డన్‌లో ఏర్పాటు చేసిన లైట్లు విరిగిపడి ఉండటాన్ని లోకేశ్ గమనించారు. ఘాట్ నిర్వహణ బాధ్యతలు చూడాల్సిన హెచ్ఎండీఏ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ ఘాట్ మరమ్మతు పనులు తన సొంత నిధులతో వెంటనే చేపట్టాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణను హెచ్ఎండీఏ అధికారులు పట్టించుకోవడం లేదంటూ అక్కడికి వచ్చిన ఎన్టీఆర్ అభిమానులు సైతం తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. ఇదేనా ఓ మహానేతకు ఇవ్వాల్సిన గౌరవం అంటూ మండిపడ్డారు. ఘాట్ నిర్వహణ తమకు అప్పగించాలని గతంలో పలుమార్లు తెలంగాణ ప్రభుత్వానికి ఎన్టీఆర్ ట్రస్ట్ విజ్ఞప్తి చేసింది. దీనిపై తెలంగాణ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు. తాజాగా ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణను చూసి ఎంతో బాధపడిన మంత్రి లోకేశ్.. అవసరమైన అనుమతులు తీసుకొని వీలైనంత తొందరగా మరమత్తు పనులు పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. కాగా, శనివారం ఉదయం నుంచీ ఎన్టీఆర్ ఘాట్ వద్దకు నందమూరి, నారా కుటుంబసభ్యులు, బంధువులు, ఎన్టీఆర్ అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి దివంగత నేతకు నివాళి అర్పించారు. హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటుడు బాలకృష్ణ, జూ.ఎన్టీఆర్, కల్యాణ్ రామ్, లక్ష్మీపార్వతి, ఏపీ ఉపసభాపతి రఘురామకృష్ణరాజు సహా పలువురు ప్రముఖులు వచ్చి ఎన్టీఆర్‌కు నివాళులు అర్పించారు.

# నీకు శిక్ష పడాలి



**కోల్‌కతా, జనవరి 18:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో ట్రైనీ డాక్టర్‌పై హత్యాచారం జరిగిన కేసులో సీల్దాలోని సీబీఐ కోర్టు శనివారం తీర్పు ఇచ్చింది. పోలీస్ వాలంటీర్ అయిన నిందితుడు సంజయ్ రాయ్‌ను దోషిగా నిర్ధారించింది. కోర్టులో ప్రవేశపెట్టిన నిందితుడిని ఉద్దేశించి 'నీకు శిక్ష పడాలి' అని న్యాయమూర్తి అన్నారు. శిక్షలను సోమవారం ఖరారు చేస్తామని తెలిపారు. కాగా, గత ఏడాది ఆగస్టు 9న ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ, ఆసుపత్రిలో రాత్రి విధుల్లో ఉన్న 31 ఏళ్ల జూనియర్ డాక్టర్‌పై హత్యాచార సంఘటన జరిగింది. సివిల్ వాలంటీర్ సంజయ్ రాయ్‌ను ప్రధాన నిందితుడిగా పోలీసులు గుర్తించారు. ఆగస్ట్ 10న అతడ్ని అరెస్ట్ చేశారు. కలకతా హైకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసు దర్యాప్తును సీబీఐ చేపట్టింది. ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్‌ను కూడా సీబీఐ అధికారులు అరెస్ట్ చేశారు. మరోవైపు దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తిన ఈ కేసులో 120 మంది సాక్షులను సీబీఐ విచారించింది. నిందితుడికి మరణశిక్ష విధించాలని కోర్టులో వాదించింది. జనవరి 9న ఈ కేసులో వాదనలు పూర్తయ్యాయి. దీంతో సీల్దాలోని సీబీఐ కోర్టు శనివారం తీర్పు ఇచ్చింది. నిందితుడు సంజయ్ రాయ్‌ను దోషిగా నిర్ధారించింది. సోమవారం శిక్షలు ఖారారు చేస్తామని కోర్టు వెల్లడించింది.

# పాతకార్డులపై అమాత్యుల్లో భయమెందుకు?

**హైదరాబాద్, జనవరి 18 :** నకిలీ రేషన్ కార్డులను ఎత్తేయడంలోనూ..బియ్యం ధరలు పెంచడంలోనూ కాంగ్రెస్ ÷-రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది. దుబారా తగ్గించుకుంటే తప్ప అప్పులు కట్టలేని దుస్థితి ఉంది. ఈక్రమంలో ఒక్కో పథకాన్ని సమీక్షించుకుని ముందుకు సాగాల్సి ఉంది. కొత్తగా రేషన్ కార్డులు ఇచ్చే క్రమంలో పాతవి తొలగించడం లేదని పదేపదే ప్రకటనలు చేస్తున్నారు. పాతకార్డులు తొలగిస్తే ఎక్కడ తమ ఓటుబ్యాంక్ గల్లంతు అవుతుందో అన్న భయం నేతలను వెన్నాడుతోంది. నిజానికి పాత కార్డుల్లో అనర్హులను తొలగించాల్సిందే. దీనికి ధైర్యంగా ప్రకటన చేయాలి. ఇందులో తప్పులేదు. అలాగే అనర్హులకు కార్డులు ఇచ్చి బియ్యం ఇవ్వడం అన్నది దుబారా కిందకే వస్తుంది. అలాగే 2025లో కూడా ఇంకా రూపాయికే కిలో బియ్యం ఇవ్వాలన్న ఆలోచన కూడా దుర్మార్గమైనదే. ఈ రెంటినీ సమీక్షించకుంటే ఖజానాకు బొక్క పడుతూనే ఉంటుంది. ఇకపోతే చాలామంది అర్హులు కార్డులకోసం గత దశాబ్దకాలంగా ఎదురుచూస్తున్నారు. ప్రజల సుదీర్ఘ ఎదురుచూపులకు తెరపడనుంది. దాదాపు దశాబ్దకాలం తర్వాత తెలంగాణలో కొత్త రేషన్‌కార్డులు రానున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 6.68 లక్షల కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు ఇవ్వనున్నారు. సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా పౌరసరఫరాలశాఖ అనేక వడపోతల అనంతరం జాబితా సిద్ధం చేసినట్లు సమాచారం. ప్రభుత్వం నుంచి ఏ చిన్న పథకం పొందాలన్నా ముందుగా అడిగేది రేషన్‌కార్డే. పేదలకు గుర్తింపు కార్డుగా మారిన రేషన్ కార్డులను దాదాపు దశాబ్దకాలం పాటు కేసీఆర్ సర్కార్ అందజేయలేదు. ఎప్పుడు అడిగినా ఇదిగో, అదిగో అంటూ కాలం వెళ్లదీసారు. తప్ప...తెలంగాణ ఏర్పడిన తర్వాత ఒక్కసారే ఒక్కసారి కూడా పూర్తిస్థాయిలో పేదలకు రేషన్‌కార్డులు అందలేదు. అన్ని అర్హతలు ఉండి కూడా రేషన్‌కార్డు లేక ఎందరో ప్రభుత్వ పథకాలకు దూరమయ్యారు. ఆఖరికి ఆస్పత్రుల్లో చికిత్స పొందడానికి కూడా రేషన్‌కార్డే ప్రమాణికంగా ఉండటంతో పేదప్రజలు రేషన్ కార్డుల కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు ఆ పేదల నిరీక్షణ ఫలించింది. కొత్త రేషన్ కార్డుల జారీ పక్రియ కొద్దిరోజుల్లో ప్రారంభం కానుంది. ఎన్నికల హామీల్లో భాగంగా కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన మాట ప్రకారం కొత్త రేషన్ కార్డులను అందజేస్తోంది. రేవంత్‌రెడ్డి సర్కార్ తీసుకురానున్న ఐదు గ్యారెంటీలు అమలు చేయాలంటే ముందుగా అర్హులను గుర్తించాలి. ఆవిధమైన అర్హుల గుర్తింపు కోసమే ముందుగా రేషన్‌కార్డులను ప్రభుత్వం జారీ చేస్తోంది. ఇటీవలే నిర్వహించిన ఇంటింటి సర్వేతోపాటు... ప్రజాపాలన దరఖాస్తుల ఆధారంగా ప్రభుత్వం వివరాలు సేకరించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా 6.68 లక్షల కుటుంబాలు రేషన్ కార్డులకు అర్హమైనవిగా గుర్తించారు. ఈ జాబితాను రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు పంపించి ఈనెల 20 నుంచి 24 వరకు గ్రామసభలు, బస్తీ సభలు నిర్వహించనున్నారు. అభ్యంతరాల స్వీకరణ తర్వాత తుది జాబితా ఖరారు చేయనున్నారు. జిల్లా కలెక్టర్లు ఖారారు చేసిన జాబితా ప్రకారం పౌరసరఫరాల శాఖ కార్డులను మంజూరు చేయనుంది. జనవరి 26వ తేదీ నుంచి అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు అందజేయనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐదుగ్యారెంటీలైన ఆరోగ్యశ్రీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్, ఫీజు రియింబర్స్‌మెంట్ వంటి సంక్షేమ పథకాలకు రేషన్‌కార్డే ఆధారం. అందుకే రేషన్‌కార్డులకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. గతంలో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించగా....ఇప్పుడు మాత్రం ఇటీవల నిర్వహించిన సమగ్ర సర్వే నుంచి వివరాలు సేకరిస్తున్నారు. కొత్త రేషన్ కార్డులు కావాలన్నవారి వివరాలు, కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయించుకునేవారి వివరాలను వడబోశారు. అన్ని అర్హతలు పరిశీలించిన తర్వాత 6,68,309 కుటుంబాలకు కొత్త కార్డులు అందజేయాలని నిర్ణయించారు. గ్రామసభల అనంతరం కొత్త కార్డులు జారీ చేయనున్నారు. హైదరాబాద్‌లోనే అత్యధికంగా 83 వేల285 మంది అర్హులు ఉండగా...వనపర్తి జిల్లాలో అత్యల్పంగా 6 వేల647 కుటుంబాలు ఉన్నాయి. ప్రస్తుతానికి సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంతకాలతో కూడిన లేఖలనే కార్డులుగా అందజేస్తారు. కొంతకాలం తర్వాత పాతవారికి, కొత్తవారికి కలిపి కొత్త రేషన్ కార్డులు అందజేయనున్నారు. అయితే ఎప్పటికైనా అర్హులను గుర్తించడం ముఖ్యం. అర్హులకే బియ్యం లేదా ఇతర పథకాలు అందాలి. అలాగే బియ్యం ధరలను కనీసం పది రూపాయలైనా చేయాల్సిందే.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం
19 జనవరి
2025





# మంచు ఫ్యామిలీలో తగ్గని మంటలు

### మంచు మనోజ్‌పై మోహన్‌బాబు ఫిర్యాదు

### కలెక్టర్‌ను కలిసిన మనోజ్



హైదరాబాద్,జనవరి 18 : మంచు ఫ్యామిలీలో మంటలు తగ్గేలా కనిపించడం లేదు. రోజుకో అంశంపై మంచు కుటుంబంలో గొడవలు బయటపడుతూనే ఉన్నాయి. ఇటీవల తిరుపతిలో మోహన్ బాబు కాలేజ్ వద్ద వివాదం గురించి మరువక ముందే మంచు ఫ్యామిలీలో మరో వివాదం తెరపైకి వచ్చింది. ఆస్తులకు సంబంధించి మోహన్‌బాబు మెజిస్ట్రేట్‌ను ఆశ్రయించారు. తన ఆస్తుల్లో ఉన్న అందర్నీ వెకేట్ చేయించాలంటూ జిల్లా మెజిస్ట్రేట్‌కు మంచు మోహన్ బాబు ఫిర్యాదు చేశారు. జల్‌పల్లిలో ఉన్న తన ఆస్తులను కొంతమంది అక్రమంగా ఆక్రమించుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తన ఆస్తిలో ఉన్న వారందరినీ వెంటనే ఖాళీ చేయించి, తనకు అప్పగించాలని మోహన్ బాబు కోరారు. గత కొన్ని రోజులుగా మోహన్ బాబు తిరుపతిలోనే ఉంటున్న విషయం తెలిసిందే. జల్‌పల్లిలోని ఇంట్లో మంచు మనోజ్ నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో సీనియర్ సిటిజన్ ఆక్ట్ ప్రకారం తన ఆస్తులను స్వాధీనం చేసి ఇవ్వాలని మోహన్ బాబు కోరారు. మోహన్ బాబు ఫిర్యాదుపై జిల్లా కలెక్టర్ స్పందించారు. పోలీసుల దగ్గర నుంచి మోహన్ బాబు ఆస్తులపై నివేదిక తీసుకున్న కలెక్టర్.. జల్‌పల్లిలో ఇంటిలో ఉంటున్న మంచు మనోజ్‌కు నోటీసు ఇచ్చారు. ఈ క్రమంలో తన అన్న మంచు విష్ణును ఉద్దేశిస్తూ మంచు మనోజ్ ఆసక్తికర ట్వీట్ చేశారు. ఇన్ని రోజులు జరుగుతున్న వివాదలకు తెర వేసే విధంగా మనోజ్ ట్వీట్ చేసినట్లు తెలుస్తోంది. 'రండి ఇద్దరం కలిసి కూర్చొని మాట్లాడుకుందాం. నేను ఒక్కడినే వస్తాను ఏ ప్లేస్ కైనా వస్తాను. ఎవర్నో అడ్డం పెట్టుకొని మాట్లాడాల్సిన అవసరం నాకు లేదు. నాన్నని, మహిళ, సిబ్బందిని అడ్డం పెట్టుకొని మాట్లాడవలసిన అవసరం లేదు. మన వద్ద ఉన్న సమస్యని ఒక పరిష్కారం తీసుకొని వద్దాం. ఆరోగ్యకరమైన వాతావరణంలో చర్చలు జరుపుకుందాం' అంటూ మనోజ్ ట్వీట్ చేశారు. అయితే మనోజ్ ట్వీట్ చేసిన కొన్ని గంటల్లోనే మోహన్ బాబు ఈ విధంగా ఫిర్యాదు చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అసలు మంచు కుటుంబంలో గొడవలు ఎప్పుడు సర్దుమణుగుతాయని అంతా అనుకుంటున్న పరిస్థితి.గత కొన్ని రోజులుగా మంచు ఫ్యామిలీలో గొడవలు రాష్ట్రంలో హాట్‌టాపిక్‌గా నిలిచాయి. ముఖ్యంగా మంచు మోహన్‌బాబు, విష్ణు. మనోజ్‌ల మధ్య ఆస్తి తగాదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్‌తో మంచు మనోజ్ భేటీ అయ్యారు. భూతగాదాల విషయంలో అదనపు కలెక్టర్‌ను మనోజ్ కలిశారు. కాగా.. జల్‌పల్లిలో ఉన్న తన ఆస్తులను కొంతమంది అక్రమంగా ఆక్రమించుకున్నారని జిల్లా మెజిస్ట్రేట్‌కు మంచు మోహన్‌బాబు ఫిర్యాదు చేశారు. తన ఆస్తిలో ఉన్న వారందరినీ వెంటనే ఖాళీ చేయించి, తనకు అప్పగించాలని మోహన్ బాబు కోరారు. గత కొన్ని రోజులుగా మోహన్ బాబు తిరుపతిలోనే ఉంటున్నారు. జల్‌పల్లిలోని ఇంట్లో మంచు మనోజ్ ఫ్యామిలీ నివాసం ఉంటోంది. ఈ క్రమంలో సీనియర్ సిటిజన్ ఆక్ట్ ప్రకారం తన ఆస్తులను స్వాధీనం చేసి ఇవ్వాలని మోహన్ బాబు కోరారు. మోహన్ బాబు ఫిర్యాదుపై జిల్లా మెజిస్ట్రేట్ హోదాలో ఉన్న కలెక్టర్ స్పందించారు. పోలీసుల దగ్గర నుంచి మోహన్ బాబు ఆస్తులపై నివేదిక తీసుకున్న కలెక్టర్.. జల్‌పల్లి

ఇంటిలో ఉంటున్న మంచు మనోజ్‌కు నోటీసు ఇచ్చారు. ఈ నోటీసు మేరకు మంచు మనోజ్.. ఈరోజు అడిషనల్ కలెక్టర్ ముందు విచారణకు హాజరయ్యారు. కొంత సమాచారాన్ని కూడా మంచు మనోజ్ ఇచ్చినట్లు తెలుస్తోంది. విచారణ ముగిసిన అనంతరం మీడియాతో మంచు మనోజ్ మాట్లాడే అవకాశం ఉంది. అయితే జల్‌పల్లి ఘటనతో పాటు ఇటీవల తిరుపతిలో జరిగిన వివాదాలపై మంచు మోహన్‌బాబు, విష్ణు, మనోజ్ పరస్పరం ఒకరిపై ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.మోహన్‌బాబు, విష్ణు ఒకటిగా ఉండిగా ఫిర్యాదు చేయగా.. మనోజ్ సింగిలాగే పోలీసులకు ఫిర్యాదు చేశారు. వీరి ఫిర్యాదులపై పోలీసులు కూడా విచారణ చేశారు. ఇప్పుడు తాజాగా కలెక్టర్ ఇచ్చిన నోటీసులపై మంచు మనోజ్ విచారణకు హాజరయ్యారు. విచారణ అనంతరం మనోజ్ విషయంలో కలెక్టర్ ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నారు.. జల్‌పల్లిలో ఇంటి ఖాళీ చేయి-ంస్తారా లేక మరేదైనా నిర్ణయం తీసుకుంటారా అనేది తెలియాల్సి ఉంది. అలాగే విచారణ తర్వాత మనోజ్ స్పందన ఏంటి అనేది కూడా ఉత్కంఠగా మారింది.

## 9వ సాయుధ దళాల వెటరన్స్ డే

### నావికాదళ కమాండ్ ఆధ్వర్యంలో పెరేడ్

విశాకపట్టణం, జనవరి 18 : 9వ సాయుధ దళాల వెటరన్స్ డే సందర్భంగా తూర్పు నావికాదళ కమాండ్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం పెరేడ్ నిర్వహించారు. బీచ్ రోడ్ లోని విశ్వప్రియ ఫంక్షన్ హాల్ వద్ద నుండి కోస్టల్ బ్యాటరీ వరకు తొలి వెటరన్స్ డే పెరేడ్ జరిగింది. ఈ పెరేడ్ ను తూర్పు నావికాదళ కమాండ్ ఎ÷-లాగ్ ఆఫీసర్ ఇన్ చీఫ్ వైస్ అడ్మిరల్ రాజేష్ పెందార్కర్, నేవీ ఫౌండేషన్ అధ్యక్షుడు వైస్ అడ్మిరల్ వీకే నంబళ్ల (రిటైర్డ్), వెటరన్ సెయిలర్స్ ఫోరం గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్ , నేవీ మాస్టర్ చీఫ్ పెట్టీ ఆఫీసర్ (రిటైర్డ్) డాక్టర్ పి.చంద్ర శేఖర్ జెండా ఊపి ప్రారంభించారు. పెరేడ్ అనంతరం వైస్ అడ్మిరల్ రాజేష్ పెందార్కర్ మాట్లాడుతూ తూర్పు నావికాదళం చేపట్టిన పెరేడ్ భారత దేశ వీరుల వారసత్వాన్ని గౌరవించడంతోపాటు సాయుధ దళాల్లో పనిచేస్తున్న, పదవీ విరమణ చేసిన సభ్యుల మధ్య బంధాన్ని బలోపేతం చేస్తుందని అన్నారు. దేశ సార్వభౌమత్వాన్ని సమగ్రతను పరిరక్షించడానికి తమ జీవితాలను అంకితం చేసిన వారిని మరొకసారి గౌరవించుకోవటానికి అవకాశం కల్పిస్తుందని అన్నారు. భారత నేవీ తరుపున వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఇటీవల భారత నేవీలో వస్తున్న ఆధునిక విధానాల పట్ల అవగాహనతో పాటు సేవలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి త్రివిధ దళాలకు సంబంధించిన హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటితోపాటు స్పర్శ (సిస్టం ఫర్ పెన్షన్ అడ్మినిస్ట్రేషన్), ఎక్స్ సర్వీసెస్ కంట్రిబ్యూటర్ హెల్త్ స్కీమ్ (ఇసిహెచ్ఎస్), ప్రముఖ బ్యాంకుల ప్రతినిధులు ద్వార పెండింగ్ కేసుల పరిష్కారానికి పలు స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా లీ ఫార్మా అనే స్వచ్ఛంద సంస్థ బోన్ అండ్ జాయింట్ హెల్త్ క్యాంప్ ను నిర్వహించిందని రాజేష్ పెందార్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో 500 మందికి పైగా త్రివిధ దళాల వెటరన్ సభ్యులు , ఎ÷-లాగ్ ఆఫీసర్లు, ఈఎన్సీ సిబ్బంది, సీనియర్ సివిల్ ప్రముఖులు, నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్సీసీ), సీ క్యాడెట్ కార్ప్స్ మూడు విభాగాలు, సైనిక్ స్కూల్ కోరుకొండ విద్యార్థులు విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేందిర ప్రసాద్, నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఆర్థికాభివృద్ధికి కీలక నిర్ణయం

- మెప్మా సభ్యులతో ప్రత్యేక డ్రైవ్
- ప్రతి మహిళకు వ్యక్తిగత రుణాలకు అవకాశం



**హైదరాబాద్, జనవరి 18:** రాష్ట్రంలోని ప్రతి పేదింటి మహిళా ఆర్థికాభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నగర, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే మహిళలకు పేదవర్గాలకు చెందినవారైతే చాలు. తెల్లకార్డు తప్పనిసరిగా ఉండి తీరాలి. దీంతో పాటుగా స్వయం సహాయక సంఘాల్లో సభ్యులై ఉండాలి. ఈ పథకానికి అర్హులై ఉండి కూడా డ్రాక్రా గ్రూపుల్లో లేమని సిటీలు, పట్టణాల్లోని మహిళలు చింతించాల్సిన అవసరం లేదు. అలాంటి వారి కోసం ప్రభుత్వమే తగిన ఏర్పాట్లు చేసింది. కొత్తగా డ్వాక్రా గ్రూపుల్లో సభ్యత్వం పొందడానికి, స్వయం సహాయక సంఘాల ఏర్పాటుకు మెప్మా (పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ - సహకరిస్తుంది. అర్హురాలైన ప్రతి మహిళలకూ సభ్యత్వం కల్పించి పథక ప్రయోజనాలు అందేలా చూస్తుంది. కొత్తగా డ్వాక్రా సంఘాల్లో చేరాలని ఆశించే మహిళలు ఎక్కడికో వెళ్లాల్సిన పనిలేదు. మెప్మా ప్రతినిధులే మీ ఇంటికి వచ్చి ఆ అవకాశం కల్పిస్తారు. ఇందుకోసం ప్రత్యేక డ్రైవ్‌ని ప్రారంభించింది ప్రభుత్వం. జనవరి చివరి వరకూ చేపట్టే ఈ డ్రైవ్‌లో భాగంగా మెప్మా ఉద్యోగులు, సిబ్బందీ ఇంటింటికీ వెళ్లి ప్రత్యేక సర్వే నిర్వహిస్తారు. డ్వాక్రా గ్రూపుల్లో లేని మహిళల వివరాలు సేకరించి నెలాఖరు కంతా ఆ డేటా మొత్తం ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. ఆసక్తి ఉండి అర్హులైతే చాలు. మెప్మా సభ్యులే వారిని స్వయం సహాయక సంఘాల్లో చేర్చుతారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మెప్మానే అర్హులైన మహిళలను స్వయం సహాయక సంఘాల్లో చేర్పించి రుణాలు ఇప్పిస్తుంది. గడువులోగా పని చేయాలని తెలంగాణ ప్రభుత్వం రూల్ పెట్టడంతో వీలైనంత త్వరగా ఈ పని పూర్తిచేసేందుకు ప్రయత్నిస్తోంది మెప్మా. ఇందిరా మహిళాశక్తి పథకంలో భాగంగా.. కొత్తగా డ్వాక్రా గ్రూపులో సభ్యత్వం పొందిన ప్రతి మహిళకు రూ.3.50 లక్షల వ్యక్తిగత రుణం ఇస్తారు. గరిష్ఠ రుణ పరిమితి రూ.15లక్షల వరకూ ఉంటుంది. మెప్మా స్వయం సహాయక సంఘాలకు లభించే అన్ని ప్రయోజనాలూ వీరికి లభిస్తాయి. ఈ పథకం పొందినవారు ప్రమాదవశాత్తూ మరణిస్తే కుటుంబ సభ్యులకు రూ.10 లక్షల బీమా పరిహారం దక్కుతుంది. సాధారణ మరణం అయితే రూ.2 లక్షల బీమా పరిహారం ఇస్తారు. తెల్లరేషన్ కార్డు తప్పనిసరిగా ఉండాలి. మెప్మా ద్వారా డ్వాక్రా సంఘాల్లో చేరి ఉండాలి. ఇందిరా మహిళాశక్తి పథకం కింద రుణం తీసుకునే మహిళ.. ఏదైనా వ్యాపారం మొదలుపెట్టవచ్చు. పెద్ద వ్యాపారం చెయ్యాలనే ఆలోచన ఉన్నవారు మెప్మా ఉద్యోగుల సహాయంతో భారీ మొత్తంలో రుణాలు పొందవచ్చు. మరిన్ని వివరాలకు మెప్మా టోల్ ఫ్రీ నంబర్ 040 1234 1234కి కాల్ చేయవచ్చు.

## పంచాయితీ కార్మికులపై మాట్లాడే హక్కు లేదు

### గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క



హైదరాబాద్,జనవరి18 : పంచాయతీ కార్మికుల వేతనాలపై మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ నేత, శాసనసభ్యుడు హరీష్ రావుకి లేదని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు. 2023 మార్చి 13న కలెక్టరేట్ల ముందు వంటా వార్పు చేపట్టి నిరసన తెలిపిన వార్త కథనాలను మరిచారా? అని ప్రశ్నిస్తూ మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలను మంత్రి ఖండించారు. ఈ మేరకు ఆమె గురువారం ఒక ప్రకటన జారీ చేశారు. ఆయన ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడే నెలల తరబడి జీతాలు రాక పంచాయతీ కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తు చేశారు. అధికారంలో ఉన్నప్పుడు జీతాలు ఇవ్వకుండా అవస్థలకు గురి చేసి ఇప్పుడు మొసలి కన్నీరు కార్చడం వల్ల ప్రయోజనం శూన్యమని అన్నారు. పంచాయతీ కార్మికులు, ఎంజిఎన్ఆర్ఈజిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్ల వంటి వేల మంది చిరు ఉద్యోగులను కనీసం మీ ప్రభుత్వం గుర్తించ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ తప్పులను మేము సరిదిద్దుతున్నాం, మీ హయాంలో అన్యాయానికి గురైన వర్గాలను ఆత్మగౌరవంతో తలెత్తుకునేలా చేస్తున్నామని గట్టిగా బదులిచ్చారు. గ్రామ స్థాయిలో చిరు ఉద్యోగులకు సైతం ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే ప్రతి నెలా సకాలంలో జీతాలు చెల్లించే విధానాన్ని రూపొందించి దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు. ఇకపై 92 వేల మంది పంచాయతీ స్థాయి సిబ్బందికి ప్రభుత్వ

ఉద్యోగులకు తరహాలోనే జీతాలు చెల్లిస్తోందని తెలిపారు. అవాస్తవాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను మానుకోవాలని ఆమె హితవు పలికారు.

# జమిలి ఎన్నికలు ఫెడరల్ వ్యవస్థకు వ్యతిరేకం కాదు

### ఆనాడు లేని అభ్యంతరం ఇప్పడే ఎందుకో

### జెపిసి అన్ని విషయాలను చర్చిస్తుందన్న కేంద్రమంత్రి

న్యూఢిల్లీ,జనవరి 18 : లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహించడం ఫెడరల్ వ్యవస్థకు వ్యతిరేకం కాదని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ శనివారం స్పష్టం చేశారు. జమిలి ఎన్నికల వల్ల పాలన మెరుగు అవుతుందని ఆయన స్పష్టం చేశారు. 'ఓ జాతీయ సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మేఘ్వాల్ మాట్లాడుతూ, మొదటి కొన్ని లోక్‌సభ, శాసనసభ ఎన్నికలను 1952 నుంచి కలిపే నిర్వహించారని చెప్పారు. అవి ఫెడరల్ వ్యవస్థకు వ్యతిరేకం కాకపోయి ఉంటే 'ఇప్పుడు ఎందుకు చేటు' అని ఆయన ప్రశ్నించారు. సభా కమిటి ముసాయిదా చట్టాలను పరిశీలించాలనే ఆసక్తితో ప్రధాని నరేంద్ర మోడీ కూడా ఉన్నందున జమిలి ఎన్నికల బిల్లులను పార్లమెంట్ సంయుక్త కమిటీ (జెపిసి)కి నివేదించినట్లు మేఘ్వాల్ తెలియజేశారు. సంయుక్త కమిటీ తొలి సమావేశంలో శాసన విభాగం కార్యదర్శి రాజీవ్ మణి జమిలి ఎన్నికలకు సంబంధించిన వివిధ అంశాలను, ఆ ఎన్నికల చరిత్రను సభ్యులకు వివరించారని మంత్రి తెలిపారు. 'ఇప్పుడు వారు (ఒక దేశం ఒకే ఎన్నికలను వ్యతిరేకిస్తున్నవారు) చేస్తున్న అతిపెద్ద ఆరోపణ ఏమిటంటే అవి ఫెడరల్ వ్యవస్థకు వ్యతిరేకం అన్నది. 1952 ఎన్నికలను నిర్వహించినప్పుడు అన్ని శాసనసభలకు ఎన్నికలను ఒకేమారు నిర్వహించారని నేను చెప్పదలిచాను. 1957 ఎన్నికలను, 1962 ఎన్నికలను ఒకే మారు నిర్వహించారు. 1967 ఎన్నికలను ఒకే మారు నిర్వహించారు/ అవి ఏవిధంగా (ఫెడరల్ వ్యవస్థకు) చేటు?' అని ఆయన అన్నారు. జమిలి ఎన్నికలు సుపరిపాలనకు, సత్వర అభివృద్ధికి దారి తీస్తాయని మేఘ్వాల్ చెప్పారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి కారణంగా ఎప్పటికప్పుడు తలెత్తుతుండే ఇబ్బందులు పరిహారం అవుతాయని ఆయన స్పష్టం చేశారు. జమిలి ఎన్నికల వ్యవస్థ ఏమిటో జెపిసిలోని ప్రతిపక్ష సభ్యులకు వివరించినట్లు, వారు అర్థం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. 'లోక్‌సభ 'నియుక్త తేదీ' ఏమిటి అనేది కూడా వారితో చెప్పడమైంది, వారు ప్రతిదీ అర్థం చేసుకున్నారు' అని మంత్రి తెలియజేశారు. 'ఎవరో దానిని వ్యతిరేకిస్తుంటే వారు రాజకీయ కారణాలతోనే అలా చేస్తున్నారు' అని మేఘ్వాల్ ఆరోపించారు. వక్ఫ సవరణ బిల్లుపై ప్రశ్నకు మంత్రి సమాధానం ఇస్తూ, ఉభయ సభల సంయుక్త కమిటీ ముసాయిదా చట్టాలను పరిశీలిస్తున్నదని, సంప్రదింపులు సాగిస్తున్నదని చెప్పారు. 'ఒక గ్రామంలో ఏదో ఒక ఆస్తి ఉన్నప్పుడు, ఒక రోజు మీరు వచ్చి అది వక్ఫ ఆస్తి అని, అది వక్ఫ ఆస్తి అవుతుందని అంటే ఎలా' అని మేఘ్వాల్ అన్నారు. ఆక్రమణ విషయంలో ఒక విధానం ఉండాలని ఆయన సూచించారు. కమిటీ నివేదిక సమర్పించిన తరువాత అది పరిశీలనకు, ఆమోదముద్రకు పార్లమెంట్ ముందుకు వస్తుందని ఆయన చెప్పారు. ప్రార్థన మందిరాల చట్టం అంశంపై ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం ఇస్తూ, ఆ వ్యవహారం సుప్రీం కోర్టులో ఉన్నప్పుడు దానిపై వ్యాఖ్యానించడం చేయరాదు అని అన్నారు.

# పదేళ్లుగా గుర్తుకు రాని రైతులపై మొసలి కన్నీరు

### బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి తుమ్మల



హైదరాబాద్,జనవరి 18 : రైతు సంక్షేమం కోసం పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నిర్మాణాత్మక సలహాలు ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతున్న బీఆర్ఎస్ చేయనివి, చేసినట్టు తమప్రభుత్వం ఏమి చేయనట్లు పదేపదే మాట్లాడటం విడ్డూరంగా ఉందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. -రైతు బంధు పేరుతో రైతాంగాన్ని దగా చేసిన బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న దొంగదీక్షలను తెలంగాణ సమాజం గమనిస్తుందన్నారు. పదేళ్ళు అధికారంలో ఉన్నపుడు గుర్తుకురాని రైతులపై ఈ రోజు బీఆర్ఎస్ నాయకులకు మొసలి కన్నీరు కారుస్తున్నారని తెలిపారు. ప్రతి పంట కాలంలో రైతుబంధు ఎప్పుడు మొదలు పెట్టి ఎప్పటి వరకు ఇచ్చారో గుర్తుచేసుకోవాలని సూచించారు. రైతుబంధు పేరు చెప్పి పంటల భీమా, వ్యవసాయ యాంత్రికరణ పథకాలకు తిలోదకాలు ఇచ్చింది బీఆర్ఎస్ నాయకులు కాదా ? అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం సృష్టించిన ఆర్థిక విధ్వంసంతో కుదేలైన ఆర్థిక పరిస్థితులను తాము క్రమంగా చక్కబెట్టుకుంటు రైతులకు ఇచ్చిన మాటలను నిలబెట్టుకుంటు, ఒక్కొక్క పథకాన్ని అమలుచేస్తున్నామని మంత్రి తుమ్మలు వెల్లడించారు. గ్రామీణ ప్రజలు రెండు పర్యాయలు ఎన్నికలలో బిఆర్ఎస్‌ని తిరస్కరించారని, ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు వాస్తవాలను తెలుసుకుని మాట్లాడితే మంచిదని మంత్రి తుమ్మల హితవు పలికారు.

# తిరుమలలో వరుస దుర్ఘటనలపై కేంద్రం దృష్టి

### క్షేత్రస్థాయి పరిశీలనకు హోంశాఖ సెక్రటరీ రాక

తిరుమల,జనవరి 18 : కొన్ని రోజులుగా తిరుమలలో జరుగుతున్న వరస ఘటనలపై కేంద్ర ప్రభుత్వం సీరియస్‌గా స్పందించింది. ఈనెల 8న తిరుపతి తొక్కిసలాట,13న లడ్డూ కౌంటర్ అగ్నిప్రమాద ఘటనలపై టీటీడీ నుంచి కేంద్ర హోంశాఖ నివేదిక కోరింది. క్షేత్రస్థాయి పరిశీలనకు హోంశాఖ అడిషనల్ సెక్రటరీ సంజీవ్ కుమార్ జిందాల్ ని పంపుతున్నట్లు తెలిపింది. మరో రెండ్రోజుల్లో తిరుమలకు సంజీవ్ కుమార్ జిందాల్ రానున్నారు. అక్కడ పర్యటించి ప్రమాదాలకు గల కారణాలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నారు. టీటీడీ చరిత్రలో ఇలాంటి ఘటనలపై మొదటిసారిగా కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుంది. దీంతో ఏం జరుగుతుందోనని టీటీడీ అధికారుల్లో కొంత ఆందోళన కనిపిస్తోంది. కాగా, ఈనెల 8న తిరుమల శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. లక్షల్లో భక్తులు రావడంతో టోకెన్లు ముందుగానే ఇవ్వాలని టీటీడీ నిర్ణయించింది. అయితే క్యూలైన్లలో ఒకేసారి భక్తులను వదిలిపెట్టడంతో పెద్దఎత్తున తొక్కిసలాట జరిగింది. దీంతో పెద్దఎత్తున ప్రాణ నష్టం జరిగింది. ఆరుగురు మృతిచెందగా.. పదుల సంఖ్యలో భక్తులు గాయపడ్డారు. ఘటనపై సీఎం చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతులు, గాయపడిన వారి కుటుంబాలను ముఖ్యమంత్రి పరామర్శించారు. బాధితులకు పరిహారం ప్రకటించారు. కాగా, ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.

# అకస్మాత్తుగా చెత్తలారీలో మంటలు..దగ్ధం

మేడ్చల్ మల్కాజ్ గిరి, జనవరి 18 :మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలో దమ్మాయి గూడలో చెత్త లారీ పూర్తిగా దగ్ధం అయ్యింది. డంపింగ్ యార్డుకు వెళ్తుండగా అహ్మద్ గూడ సాయిబాబా ఆలయం దగ్గరకు రాగానే లారీలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. చెత్త లారీలోనీ సెల్ఫ్ మోటార్ లో మంటలు రావడంతో డ్రైవర్ సతీష్ లారీని పక్కకు ఆపేశారు.మంటలు ఆర్పే ప్రయత్నం చేశాడు కానీ ఒక్కస్తారిగా మంటలు రావడంతో బయంతో డ్రైవర్ దూరం వెళ్లాడు. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. సంఘటన స్థలానికి వచ్చిన పోలీసుల్కు ÷ర్ సిబ్బంది మంటలను ఆర్పేశారు. ఈ ఘటనలో లారీ పూర్తిగా దగ్ధమయ్యింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం
19 జనవరి
2025



# ఛాంపియన్స్ ట్రోఫీకి భారత జట్టు

## వైస్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్

ఫిబ్రవరి 19 నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ప్రారంభం కానుంది. ఎనిమిది దేశాలు తలపడే ఈ టోర్నీ కోసం బీసీసీఐ భారత జట్టును ప్రకటించింది. కెప్టెన్ రోహిత్ శర్మ, చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. 15 మందితో కూడిన టీమ్‌ను వెల్లడించారు. ఏమైనా మార్పులు చేసుకోవడానికి ఫిబ్రవరి 13 వరకు అవకాశం ఉంది. అంతకు ముందు వాంఖడే మైదానంలోనే దాదాపు రెండున్నరగంటలకు పైగా బీసీసీఐ సమావేశం జరిగింది. దీనికి ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ హాజరు కాలేదు. శుక్రవారమే తన నివేదికను సమర్పించినట్లు వార్తలు వస్తున్నాయి. ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌కూ ఇదే జట్టు కొనసాగుతుందని బీసీసీఐ వెల్లడించింది. ఫిబ్రవరి 6 నుంచి 12 మధ్య మూడు వన్డేల సిరీస్ జరగనుంది. ఛాంపియన్స్ ట్రోఫీ గ్రూప్ ఏలో భారత్, పాకిస్థాన్, న్యూజిలాండ్, బంగ్లాదేశ్ జట్లు ఉన్నాయి. బంగ్లాదేశ్‌తో ఫిబ్రవరి 20న, పాక్‌తో ఫిబ్రవరి 23న, న్యూజిలాండ్‌తో మార్చి 2న టీమ్‌ఇండియా దుబాయ్ వేదికగా తలపడనుంది. దాదాపు ఎనిమిదేళ్ల తర్వాత ఈ ఐసీసీ టోర్నీ జరగబోతోంది. దాయాది దేశం పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తోంది. భారత్ ఆడే మ్యాచ్‌లు యూఏఈలోనూ జరగనున్నాయి. చివరిసారిగా టీమ్‌ఇండియా 2013లో ధోనీ నాయకత్వంలో విజేతగా నిలిచింది.

**జట్టు ఇదే..**

రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, రిషభ్ పంత్ (వికెట్ కీపర్), శ్రేయస్ అయ్యర్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, హార్దిక్ పాండ్య, కుల్‌దీప్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా, షమీ, అర్ష్‌దీప్ సింగ్




### కోచ్‌గా కెప్టెన్ నిర్ణయాలపై నమ్మకం ఉంచుతాడు: రోహిత్

ఛాంపియన్స్ ట్రోఫీ కోసం భారత జట్టును ప్రకటించిన సమయంలో కెప్టెన్ రోహిత్ శర్మ, చీఫ్ సెలక్టర్ పలు విషయాలపై స్పందించారు. స్క్వాడ్‌లోకి కొందరికి అవకాశం దక్కకపోవడానికి కారణాలను వెల్లడించారు. దేశవాళీలో నాణ్యమైన క్రికెట్ ఆడినప్పటికీ కరుణ్ నాయర్‌కు అవకాశం ఇవ్వలేకపోయామని.. శుభ్‌మన్ గిల్ వైస్ కెప్టెన్సీని సమర్థంగా నిర్వర్తించగలడనే నమ్మకం ఉందని వెల్లడించారు. కోచ్‌తో తనకు మనస్పర్థలు వచ్చినట్లు ఇటీవల సోషల్ మీడియాలో సాగుతోన్న ప్రచారాన్ని రోహిత్ తోసిపుచ్చాడు. గంభీర్‌తో తన సంబంధంపై వివరణ ఇచ్చాడు. సీనియర్ ఆటగాళ్లు దేశవాళీలో ఆడే అంశంపైనా స్పందించాడు. 'గత ఆరేడేళ్లుగా జాతీయ జట్టుకు ఆడే ప్లేయర్లకు దేశవాళీలో పాల్గొనేంత సమయం లేదు. ఏడాది పొడవునా అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడుతున్నప్పుడు.. కచ్చితంగా బ్రేక్ కావాలి. ఇలాంటప్పుడు డొమెస్టిక్ క్రికెట్ ఆడటం చాలా కష్టం. ఆ మ్యాచ్‌లు ఆడకుండా కావాలని తప్పించుకోవడానికి ఎవరూ ప్రయత్నించరు. ఈసారి నేను ముంబయి జట్టుకు ఆడుతున్నా. జమ్ముకశ్మీర్‌తో మ్యాచ్ ఆడేందుకు రెడీ అవుతున్నా. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ప్రకటించిన జట్టులో సిరాజ్‌ను కాకుండా అర్ష్‌దీప్ సింగ్‌కు అవకాశం ఇచ్చాం. బుమ్రా ఫిట్‌నెస్ ఎలా ఉందనేది ఇంకా తెలియని పరిస్థితి. అతడు అందుబాటులో ఉన్నా లేకున్నా అర్ష్‌దీప్ జట్టులో ఉంటే వికెట్‌కు రెండువైపులా బౌలింగ్ చేయగలడు.

## మళ్లీ విజేతగా.. డిఫెండింగ్ ఛాంపియన్‌కే ఎక్కువ అవకాశం : సునీల్ గావస్కర్




ఫిబ్రవరి 19 నుంచి ఎనిమిది దేశాలు తలపడే ఛాంపియన్స్ ట్రోఫీ మొదలుకానుంది. చివరిసారిగా 2017లో ఈ టోర్నీ జరిగింది. ఇప్పుడు పాకిస్థాన్ ఆతిథ్యంలో మళ్లీ సిద్ధమైంది. అయితే, భారత్ ఆడే మ్యాచులు దుబాయ్ వేదికగా జరగనున్నాయి. తాజాగా టీమ్‌ఇండియా తన స్క్వాడ్‌ను ప్రకటించింది. ఈ క్రమంలో భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ విజేతగా ఎవరు నిలుస్తారనేదానిపై విశ్లేషించాడు. తీవ్ర పోటీ ఉన్నప్పటికీ.. డిఫెండింగ్ ఛాంపియన్‌గా నిలిచిన పాక్‌కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వ్యాఖ్యానించాడు. 'ఛాంపియన్స్ ట్రోఫీలో ఫేవరెట్లు అనే ట్యాగ్‌లైన్‌ను హోమ్ టీమ్‌కే ఇవ్వాలి. వారి దేశంలో పాక్‌ను ఓడించడం తేలికైన విషయం కాదు. స్వదేశంలో జరిగిన గత వన్డే ప్రపంచ కప్ ఫైనల్‌కు భారత్ వెళ్లిన సంగతి గుర్తు పెట్టుకోవాలి. తుది పోరులో ఓడినప్పటికీ.. వరుసగా మ్యాచ్‌లను గెలుచుకుంటూ వచ్చింది. ఇప్పుడు కూడా పాక్‌కు అలాంటి అవకాశమే ఉంది. స్వదేశంలో ఆ జట్టును ఓడించడం కష్టసాధ్యమే. అందుకే, దాయాది దేశాన్ని ఫేవరెట్‌గా భావిస్తున్నా" అని గావస్కర్ వెల్లడించాడు. 'భారత్ మ్యాచులు దుబాయ్‌లో జరుగుతాయి. అక్కడ ఫాస్ట్ బౌలింగ్‌కు అనుకూలంగా ఉంటుంది. బంతి చాలా త్వరగా స్వింగ్ అవుతుంది. సర్ఫేస్ నుంచి మంచి బౌన్స్ రాబట్టొచ్చు. ఏ జట్టైతే మంచి సీమ్ ఎటాకింగ్ ఉంటుందో ఆ జట్టే పైచేయి సాధిస్తుంది" అని భారత మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ వ్యాఖ్యానించాడు. దుబాయ్ వేదికగా ఫిబ్రవరి 23న భారత్ – పాకిస్థాన్ జట్ల మధ్య మ్యాచ్ జరగనుంది. మరోవైపు పాక్ ఇంకా తమ స్క్వాడ్‌ను ప్రకటించలేదు. ఆదివారంలోగా ప్రకటించాల్సి ఉంది. ఇప్పటికే ఏడు టీమ్‌లు తమ స్క్వాడ్లతో సిద్ధంగా ఉన్నాయి.



## రంజీ మ్యాచ్‌లకు విరాట్ - కేఎల్ రాహుల్ దూరం..!

జనవరి 23 నుంచి రంజీ ట్రోఫీ గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయి. తమ స్క్వాడ్‌లో రిషభ్ పంత్‌తోపాటు విరాట్ కోహ్లీకి చోటు కల్పిస్తూ దిల్లీ క్రికెట్ సంఘం జాబితాను ప్రకటించింది. కానీ, మెడ నొప్పి కారణంగా అతడు ఆడతాడా? లేదా? అనే ప్రశ్నలకు సమాధానం దొరికింది. తాను రంజీ మ్యాచ్ ఆడలేనని బీసీసీఐకి విరాట్ సమాచారం ఇచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. ఆసీస్ పర్యటనలో చివరి టెస్టు సందర్భంలోనే మెడ పట్టేసిందని.. దానికి ఇంజెక్షన్లు కూడా వాడుతున్నట్లు క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌తోపాటు ఛాంపియన్స్ ట్రోఫీ నేపథ్యంలో గాయం నుంచి కోలుకోవడానికి తగినంత సమయం ఇవ్వాలనే ఉద్దేశంలో బీసీసీఐ ఉన్నట్లు తెలుస్తోంది. కెప్టెన్ రోహిత్ శర్మ ఆడటంపై ఇవాళ స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్‌లో భారత ఆటగాడు కేఎల్ రాహుల్ ఫర్వాలేదనిపించాడు. ఇప్పుడు రంజీ మ్యాచ్‌లోనూ ఆడతాడని తొలుత భావించారు. కర్ణాటక జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తాడని అనుకున్నప్పటికీ అతడినీ గాయం వెంటాడుతోంది. మోచేతి వద్ద నొప్పి కారణంగా అందుబాటులో ఉండనని బీసీసీఐకి చెప్పినట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో పంజాబ్‌తో మ్యాచ్‌కు అతడిని కర్ణాటక పక్కనపెట్టింది. పేలవ ఫామ్‌తో ఇబ్బందిపడుతోన్న శుభ్‌మన్ గిల్ మాత్రం పంజాబ్ జట్టుతో బరిలోకి దిగబోతున్నాడు. రవీంద్ర జడేజా కూడా సౌరాష్ట్రకు ప్రాతినిధ్యం వహించనున్నాడు.



## ధోనీ స్థాయికి పంత్ చేరువగా వచ్చాడు మహ్మద్ కైఫ్

భారత క్రికెట్‌లో ఎంఎస్ ధోనీకి ప్రత్యేకమైన స్థానం ఉంది. టీమ్‌ఇండియాకు రెండు వరల్డ్ కప్‌లు అందించిన ఏకైక సారథి. వికెట్ కీపర్ కమ్ బ్యాటర్‌గా భారత విజయాల్లో ఆయన కీలకపాత్ర పోషించాడు. అతడి తర్వాత రిషభ్ పంత్ ఆ స్థాయికి చేరుకుంటాడనేది క్రికెట్ విశ్లేషకుల అంచనా. అయితే, ఇటీవల అతని ఫామ్ కాస్త కలవరానికి గురిచేస్తున్నప్పటికీ.. ధోనీ స్థాయికి పంత్ చేరువగానే వచ్చాడని భారత మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ వ్యాఖ్యానించాడు. టీమ్‌ఇండియా కి కీలకమైన బ్యాటర్‌గా ఎదిగాడని పేర్కొన్నాడు. అయితే, పరిమిత ఓవర్ల క్రికెట్‌లో ఇంకాస్త నిలకడ ప్రదర్శించాలని సూచించాడు. అతడికి పోటీగా సంజు‌శాంసన్ ముందుకొచ్చాడని తెలిపాడు. టీ20ల్లో సంజు అద్భుతమైన ప్రదర్శన చేస్తున్నాడని కైఫ్ ప్రశంసించాడు. "సంజు శాంసన్ ఇటీవల మంచి ఆటతీరును ప్రదర్శిస్తున్నాడు. రిషభ్ పంత్ (%=అంష్టుఎష్ట్రుఖ్%)తో అభిమానులు ఎమోషనల్‌గా కనెక్ట్ అయ్యారు. టెస్టుల్లో అతడు మ్యాచ్ విన్నర్. దక్షిణాఫ్రికా, ఆసీస్ పర్యటనల్లో పంత్ ఇన్నింగ్స్‌లను ఎవరూ మరిచిపోలేరు. మంచి వికెట్ కీపర్. సంజు కంటే పంత్ అత్యుత్తమం. ఈవిషయంలో ధోనీ స్థాయికి పంత్ చేరువగా వచ్చాడు. అయితే, పరిమిత ఓవర్ల క్రికెట్‌లో నిలకడ అత్యంత అవసరం. పరిస్థితేంటో ఓ అంచనాకు రావాలి. సంజుతో పోలిస్తే పంత్ గణాంకాలు మెరుగ్గా లేవు. అతడికి 'నువ్వు పొరపాట్లు చేస్తున్నావు' అని చెప్పేవారు సరైన విషయాలు ఏంటో చెప్పడం లేదు. అలాంటి ఫ్రెండ్స్‌ను పంత్ దూరం పెట్టాలి. పరిమిత ఓవర్ల క్రికెట్ గణాంకాలు మంచిగా లేవని చెప్పాల్సిన అవసరం ఉంది. అందుకే, పంత్ కంటే సంజు శాంసన్‌కు ఎక్కువ అవకాశాలు ఇవ్వాలనే డిమాండ్లూ వస్తున్నాయి. పంత్ ఇంకాస్త అదనంగా శ్రమించాల్సిందే" అని కైఫ్ వెల్లడించాడు. 'సంజు శాంసన్ 2015లో హరారే వేదికగా టీ20ల్లోకి అరంగేట్రం చేశాడు. కానీ, అతడు 2020లో రెండో మ్యాచ్ ఆడాడు. గతేడాది తన కెరీర్‌లో అత్యుత్తమ ప్రదర్శన చేశాడు. ఇన్నింగ్స్‌ను ప్రారంభించినా.. మిడిల్ ఆర్డర్‌లో వచ్చినా పరుగులు చేయడమే అతడి లక్ష్యంగా సాగింది. కెరీర్‌లో ఇప్పటివరకు ఎత్తుపల్లాలను చవిచూశాడు. కానీ, ఎప్పుడూ పూర్తిస్థాయిలో మద్దతుగా నిలవలేదు' అని కైఫ్ వ్యాఖ్యానించాడు.

## జట్టులోకి మళ్లీ వస్తా : కరుణ్ నాయర్



భారత జట్టులోకి పునరాగమనంపై ఎన్నో ఆశలతో ఉన్నట్లు సీనియర్ క్రికెట్ కరుణ్ నాయర్ వెల్లడించాడు. ఇటీవల విజయ్ హజారే ట్రోఫీలో వరుసగా సెంచరీల మోత మోగించిన కరుణ్ నాయర్‌ను ఎంపిక చేయాలని ఇప్పటికే పలువురు మాజీలు సూచించారు. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం టీమ్‌ను ఇంకా ప్రకటించాల్సి ఉంది. వన్డే ఫార్మాట్‌లో జరిగిన విజయ్ హజారే ట్రోఫీలోనే కరుణ్ దూకుడుగా ఆడాడు. మరోవైపు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్నారు. ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌కు కూడా జట్టును ఇంకా వెలువరించలేదు. ఈ క్రమంలో తాను మళ్లీ జాతీయ జట్టులోకి వస్తానని కరుణ్ నాయర్ నమ్మకంగా చెప్పాడు. విజయ్ హజారే ట్రోఫీలో ఏడు మ్యాచుల్లో 750కిపైగా పరుగులు చేశాడు. "దేశం కోసం ఆడాలనేదే నా కల. ఇప్పటికే నేను దానిని సాధించా. కానీ, ఆ కల ఇప్పటికీ సజీవంగానే ఉంది. అందుకే, నేను ఇంకా క్రికెట్ ఆడుతున్నాననిపిస్తోంది. ఒకవేళ నేను ఇప్పుడు ఎంపికైతే ఇది నా మూడో పునరాగమనం అనుకుంటా. ఆ అవకాశం కోసం నిరంతరం శ్రమిస్తూనే ఉన్నా. నేనెప్పుడు క్రీజ్‌లోకి వెళ్లినా ఇదే నా చివరి ఛాన్స్ అనుకొని ఆడతా. ఒక్కో మ్యాచ్‌లో మెరుగైన ప్రదర్శన చేసుకుంటూ ముందుకు సాగా. నాణ్యమైన క్రికెట్ ఆడటం వరకే నా చేతుల్లో ఉంటుంది. మిగతావన్నీ మన నియంత్రణలో లేనివి. ఇప్పటికీ నేను సెలక్ట్ అవుతాననే నమ్మకం ఉంది. గతంతో పోలిస్తే నేనేమీ విభిన్నంగా ప్రయత్నించలేదు. ఇందులో ఎలాంటి రహస్యం లేదు. సంవత్సరాలుగా చేస్తోన్న తీవ్ర కృషికి ఇప్పుడు ఫలితం వచ్చినట్లు అనిపిస్తోంది. ప్రతిరోజు కొత్త సవాల్‌గా భావించా. ఇప్పుడు అవకాశం వస్తుందో లేదోనని భయపడటం లేదని చెబితే అది అబద్ధమే అవుతుంది. ప్రతి ఒక్కరికీ ఈ ఫీలింగ్ కలుగుతుంది. కానీ, రాకపోయినా నా కెరీర్ ఏమీ ముగిసిందని భావించను. ఏం జరిగిందనేది కాస్త ఆలోచిస్తా. ఆ తర్వాత మళ్లీ నేనేం చేయాలనే దానిపై దృష్టిసారిస్తా. సున్నా నుంచే మొదలు పెట్టాలని.. మరికొన్నేళ్లు కష్టపడాలని అనుకుంటా. ఇదే నా ఆలోచనా విధానం. వస్తే మాత్రం ఈసారి ఎట్టిపరిస్థితుల్లోనూ ఛాన్స్‌ను వదులుకోను" అని కరుణ్ నాయర్ వెల్లడించాడు.

## ఎంపీ ప్రియ సరోజ్‌తో రింకు పెళ్లి?





భారత క్రికెటర్ రింకు సింగ్ త్వరలోనే పెళ్లి పీటలు ఎక్కబోడుతున్నాడు. ఎస్పీ ఎంపీ ప్రియా సరోజ్‌ను మనువాడనున్నాడు. ఈ విషయాన్ని ప్రియా తండ్రి, యూపీలోని కెరకట్ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అయిన తుఫానీ సరోజ్ ధ్రువీకరించారు. పెళ్లి విషయంపై అలీఘఢ్‌లో రింకు తండ్రితో చర్చించినట్లు ఆయన వివరించారు. పార్లమెంట్ సమావేశాల తర్వాత నిశ్చితార్థం, వివాహ తేదీలను నిర్ణయించనున్నట్లు పేర్కొన్నారు. నిశ్చితార్థం లక్నోలో జరుగుతుందని పేర్కొన్నారు. జౌన్‌పూర్‌లోని మచ్లిషహర్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి సమాజ్‌వాదీ పార్టీ టికెట్‌పై ప్రియా సరోజ్ గెలుపొందారు. అయితే, రింకు సింగ్, ప్రియా నిశ్చితార్థం జరిగినట్లు వచ్చిన వార్తలు తుఫానీ సరోజ్ కొట్టిపడేశారు. సోషల్ మీడియాలో వస్తున్న వార్తల్లో నిజం లేదని తెలిపారు. ఇంకా ఇద్దరి నిశ్చితార్థం జరుగలేదని చెప్పారు. గత గురువారం రింకు కుటుంబాన్ని అలీగఢ్‌లో కలిసినట్లు పేర్కొన్నారు. వివాహం విషయంలో చర్చలు అర్థవంతంగా జరిగాయన్నారు. పార్లమెంట్ సమావేశాల జనవరి నెలాఖరు నుంచి ప్రారంభమై ఫిబ్రవరి 13 వరకు కొనసాగుతాయన్నారు. ఈ సమావేశాలు ముగిసిన తర్వాత నిశ్చితార్థం, వివాహ తేదీలను నిర్ణయించున్నట్లు తెలిపారు. ఇక రింకు సింగ్ ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్‌లో పాల్గొననున్నాడు. ఆ తర్వాత ఐపీఎల్ జరుగబోతుంది. ఐపీఎల్‌లో కేకేఆర్ తరఫున బరిలోకి దిగనున్నాడు. రూ.13కోట్లకు రింకు సింగ్‌ను కేకేఆర్ కొనుగోలు చేసింది. ఈ క్రమంలో ఎంగేజ్‌మెంట్, వివాహ తేదీల విషయంలో రింకు పెళ్లి తేదీలను జాగ్రత్తగా చూడాల్సి ఉందని.. పెళ్లితో ఆటకు ప్రభావితం కాకుండా చూసుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రియా సరోజ్ స్నేహితురాలి తండ్రి క్రికెటర్ అని తుఫానీ సరోజ్ తెలిపారు. ఆయన ద్వారా రింకు, ప్రియా ఇద్దరూ కలిశారన్నారు. ఇద్దరూ ఇరుకుటుంబాల అనుమతి పెళ్లి చేసుకుంటామని చెప్పారని.. ఈ క్రమంలోనే రింకు కుటుంబంతో చర్చలు జరిపామన్నారు. రెండు కుటుంబాల మధ్య పెళ్లి విషయంలో చర్చలు జరిగాయని తుఫానీ సరోజ్ వివరించారు.

## రోహిత్ - విరాట్.. బోత్ ఆర్ నాట్ సేమ్ : భారత మాజీ క్రికెటర్




రోహిత్ శర్మ నాయకత్వంలోనే వన్డే ప్రపంచకప్ ఫైనల్‌కు భారత్ వెళ్లింది. గత టీ20 ప్రపంచ కప్‌ను టీమ్‌ఇండియా సొంతం చేసుకుంది. కానీ, వరుసగా న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్‌లను కోల్పోవడంతో అతడిపై తీవ్రస్థాయిలో విమర్శలు రేగాయి. కెప్టెన్‌గానే కాకుండా.. వ్యక్తిగతంగానూ దారుణంగా విఫలం కావడం అభిమానులను నిరాశకు గురిచేసింది. మరోవైపు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ పరిస్థితి ఇందుకు భిన్నంగా ఏమీ లేదు. ఆసీస్‌పై మంచి రికార్డు ఉన్న అతడు.. ఇటీవల ముగిసిన బోర్డర్ –గావస్కర్ ట్రోఫీలో మాత్రం తన స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేదు. వీరిద్దరి టెస్టు భవిష్యత్తు సందిగ్ధంలో పడింది. ఈక్రమంలో భారత మాజీ క్రికెటర్ దీప్‌దాస్ గుప్తా స్పందిస్తూ.. రోహిత్‌కు రాబోయే ఐదు నెలలు అత్యంత కీలకమని వ్యాఖ్యానించాడు. రోహిత్‌తో విరాట్‌ను పోల్చడం సరైంది కాదని వ్యాఖ్యానించాడు. "ఎప్పుడూ ఒక తరానికి చెందిన ఇద్దరు క్రికెటర్లను పోల్చకూడదు. రోహిత్, విరాట్‌ను కలిపి విశ్లేషించకూడదు. గతతరం దిగ్గజ క్రికెటర్లు సచిన్, రాహుల్ ద్రవిడ్ విభిన్నమైన ప్లేయర్లు. అందుకే, ప్రతి ఆటగాడిని వ్యక్తిగతంగానే విశ్లేషించాలి. రోహిత్‌కు వచ్చే ఐదు నెలలు అత్యంత కీలకం. పరిమిత ఓవర్ల క్రికెట్ ఎక్కువగా ఆడతాడు. ఐపీఎల్ కూడా ఉంది. దేశవాళీలోనూ ఆడితే మాత్రం ఫామ్‌ను అందుకోవచ్చు. ఫిట్‌నెస్‌తోపాటు ఛాంపియన్స్ ట్రోఫీలో నిలకడైన ప్రదర్శనే కీలక అంశాలుగా మారతాయి. అప్పుడే టెస్టు సిరీస్‌కు అతడిని ఎంపిక చేయాలా? వద్దా? అని సెలక్టర్లు ఓ నిర్ణయానికొస్తారు. విరాట్ కోహ్లీ బలహీనతతో ఇబ్బందిపడుతున్నాడు. దానిని అధిగమిస్తే అతడికి తిరుగుండదు. ఫిట్‌నెస్ విషయంలో కోహ్లీ అందరికంటే మెరుగ్గా ఉంటాడని తెలిసిందే" అని దీప్‌దాస్ గుప్తా వెల్లడించాడు.



## క్వీన్ కంగన చారిత్రక తప్పిదం!

దీపిక పదుకొనే ప్రధాన పాత్రలో సంజయ్ లీలా భన్సాలీ తెరకెక్కించిన 'పద్మావత్ 3డి' సంచలన విజయం సాధించి బాక్సాఫీస్ వద్ద దాదాపు 500 కోట్లు వసూలు చేసిన మహిళా ప్రధాన చిత్రంగా రికార్డులకెక్కింది. ఈ సినిమాలో రాణి పాత్రలో దీపిక పదుకొనే నటనకు గొప్ప ప్రశంసలు కురిసాయి. అయితే ఈ చిత్రంలో తొలిగా దీపిక బదులుగా కంగనకు పద్మావత్ గా నటించే అవకాశం లభించింది. సంజయ్ లీలా భన్సాలీ కంగనను ఈ పాత్ర కోసం సంప్రదించగా, క్రియేటివ్ డిఫరెన్సెస్ తో అవకాశాన్ని కాలదన్నుకుంది. భన్సాలీ తనకు పాత్రను వివరించినప్పుడు పద్మావతి పాత్రకు అంతగా ప్రాధాన్యత లేదని భావించినందున కంగన నిర్ద్వంద్వంగా తిరస్కరించానని తెలిపింది. రాణి పద్మావతి పాత్ర సినిమా అంతటా ప్రిపరేషన్ తోనే ఉంటుందని, దర్శకుడు చెప్పినప్పుడే ఆ విషయం అర్థమైపోయిందని కంగన అన్నారు.ల ఇటీవల విడుదలైన కంగన 'ఎమర్జెన్సీ'కి మిశ్రమ స్పందనలు వస్తున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా కంగన త్రోబ్యాక్ వీడియో ఒకటి వైరల్ గా మారింది. దీనిలో క్వీన్ మాట్లాడుతూ...'పద్మావత్'లో రాణి పద్మావతి పాత్రను తనకు ఆఫర్ చేశారని కంగనా రనౌత్ వెల్లడించారు. కానీ అది అంత ముఖ్యమైన పాత్ర కాదని భావించి తిరస్కరించారు. ఈ చిత్రంలో రణవీర్ సింగ్, షాహిద్ కపూర్ ప్రధాన పాత్రల్లో నటించారు. సంజయ్ లీలా భన్సాలీ స్వీయదర్శకత్వంలో నిర్మించిన ఈ చిత్రం దీపిక, రణవీర్ ల కెరీర్ ఉత్తమ చిత్రాలలో ఒకటిగా నిలిచింది. రాజ్ పుత్ మహారాణి పాత్రలో దీపికను ఎంతో అందంగా, అద్భుతంగా చూపించారు భన్సాలీ.

## భంగిలిమలతో చెమటలు పట్టించిన నెపో కిడ్

సోషల్ మీడియాల్లో చురుగ్గా ఉండేవారికి ఆలయ.ఎఫ్ పరిచయం అవసరం లేదు. నటి పూజా భేడి నటవారసురాలు ఆలయ ఫర్నిచర్ వాలా బాలీవుడ్‌లో ప్రతిభావంతురాలైన నటి. తాను నటించిన తొలి సినిమాతోనే ఈ భామ అందరి దృష్టిని ఆకర్షించింది. జాన్వీకపూర్, ఖుషి కపూర్, అనన్య పాండే లాంటి భామలకు ఆరంభ చిత్రంతో వచ్చిన టాక్ కంటే, ఆలయ నటించిన మొదటి సినిమాకు మంచి పేరొచ్చింది. ప్రారంభ నటిగా ఆలయ ప్రతిభను క్రిటిక్స్ ప్రశంసించారు. అయితే తనకు మొదటి చిత్రం విడుదలైన తర్వాత ఆశించినన్ని అవకాశాలు రాలేదని నిర్మొహమాటంగా చెప్పింది ఆలయ. ఫర్నిచర్ వాలా. అయితే ఆలయ నిరంతరం సోషల్ మీడియాల్లో తన అభిమానులను నిరాశపరచదు. ఇటీవల ఈ భామ పోటీ ప్రపంచంలో ఇతర నెపో కిడ్స్ కి ధీటుగా పోటీపడుతూ వరుస ఫోటోషూట్లతో విరుచుకుపడుతోంది. తాజాగా మరో కొత్త ఫోటోషూట్ ని ఆలయ షేర్ చేసింది. బికినీలో ఈ బ్యూటీ అందచందాలు మతులు చెడగొడుతున్నాయి. ఆలయ రకరకాల భంగిమల్లో స్టన్నర్‌గా మతులు చెడగొడుతోంది. ప్రస్తుతం అభిమానులు ఈ ఫోటోషూట్ ని వైరల్ గా షేర్ చేస్తున్నారు. బాలీవుడ్ లో బంధుప్రీతి గురించి చాలా చర్చ సాగుతోంది. కానీ ఇతర నెపో కిడ్స్ లాగా, ఆలయ ఎందుకు ప్రజాదరణ పొందలేదో నాకు అర్థం కాలేదు అని ఒక అభిమాని రెడ్డిట్ లో వ్యాఖ్యానించాడు. ఆమె(ఆలయ) నిజానికి వారి కంటే చాలా బాగుంది. ఆమె బాగా నటించగలదు. నేను ఆలయ నటించిన మొదటి సినిమా చూశాను. ఆమె తన మొదటి సినిమాలోనే చాలా మంచి నటనను కనబరిచింది. అనన్య, సారా, జాన్వి కంటే ఆలయ ఎక్కువ అర్హురాలు అని నేను అనుకుంటున్నాను.. అని అన్నారు.





## మోస్ట్ అవైటెడ్ సినిమాలు.. రష్మిక డామినేషన్..!

నేషనల్ క్రష్ రష్మిక మందన్న 'యానిమల్', 'పుష్ప 2: ది రూల్' వంటి పాన్ ఇండియా విజయాలతో మోస్ట్ డిమాండబుల్ హీరోయిన్ గా మారిపోయింది. తన క్రేజ్ ను క్యాష్ చేసుకుంటూ, ఆచితూచి ప్రాజెక్ట్స్ ఎంపిక చేసుకుంటూ వస్తోంది. ప్రస్తుతం చేతినిండా సినిమాలతో, వరుస షూటింగులతో అమ్మడు తీరిక లేకుండా గడుపుతోంది. ఈ ఏడాదిలో పలు క్రేజీ చిత్రాలతో ప్రేక్షకులను పలకరించబోతున్న ఈ బ్యూటీ.. ఇప్పుడు IMDb లోనూ రికార్డ్ క్రియేట్ చేసింది. 2025లో సినీ ప్రియులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల జాబితాను 'ఇంటర్నెట్ మూవీ డేటాబేస్'(IMDb) సంస్థ తాజాగా విడుదల చేసింది. అందులో రష్మిక మందన్నా హీరోయిన్ గా నటించిన 'సికందర్', 'ఛావా', 'థమా' వంటి సినిమాలు ఉండటం విశేషం. టాప్-20 మోస్ట్ అవైటెడ్ మూవీస్ లిస్టులో ఆమె నటించిన మూడు సినిమాలకు చోటు దక్కడంతో, అభిమానులు రష్మికను 'ఫీమేల్ స్టార్ ఆఫ్ ది ఇయర్'గా పేర్కొంటున్నారు.

Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986